
నేటి దర్శిని తెలుగు దిన పత్రిక లో ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365

WWW.NETIDARSHINI.COM
# నేటి దర్శిని
RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక
సత్య శోధనే మా లక్ష్యం...



Contact Number
9059328777

రంగారెడ్డి మంగళవారం 12-05-2026 సంపుటి: 03 సంచిక : 11 వెల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని
Ranga Reddy Tuesday, 12-05-2026 Volume :03 Issue: 11 RS: 2 Pages:08 Editor : Katta HimaPavani



## ప్లే ఆఫ్స్ రేసులోకి
# దూసుకొచ్చిన ఢిల్లీ క్యాపిటల్స్!

- పంజాబ్‌పై 3 వికెట్ల తేడాతో డీసీ విజయం
- 211 పరుగుల లక్ష్యాన్ని 19 ఓవర్లలో ఛేజ్
- అక్షర్ పటేల్.. కెప్టెన్ ఇన్నింగ్స్..
- వరుసగా నాలుగో ఓటమి చవిచూసిన పంజాబ్

**న్యూఢిల్లీ మే11 (నేటి దర్శిని)**
ఐపీఎల్ 2026లో వరుస విజయాలతో ప్లే ఆఫ్స్ దిశగా అడుగులు వేసిన పంజాబ్ కింగ్స్.. వరుసగా నాలుగో మ్యాచులో పరాజయం పాలైంది. సోమవారం ధర్మశాల వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచులో 3 వికెట్ల తేడాతో ఓటమి చవిచూసింది. ఓడినా పాయింట్స్ టేబుల్‌లో మాత్రం టాప్-4లోనే

-మిగతా 2 లో



## బెంగాల్‌నూతన ప్రభుత్వం
# కీలక నిర్ణయం

- సరిహద్దుల్లో కంచె ఏర్పాటుకు అంగీకారం
- ఉద్యోగుల పదవీవిరమణ వయసు పెంపు
- మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం

**కోల్‌కతా,**
పశ్చిమ బెంగాల్‌లో ఏర్పాటైన నూతన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారత్- బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కంచె నిర్మాణం కోసం బీఎస్‌ఎఫ్‌కు భూమిని కేటాయిస్తూ తొలి మంత్రివర్గ సమావేశంలోనే నిర్ణయం తీసుకుంది. దీనిపై ముఖ్యమంత్రి సువేందు అధికారి మాట్లాడుతూ.. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగానే బంగ్లాదేశ్ వెంబడి ఉన్న సరిహద్దుల్లో కంచె నిర్మాణానికి బీఎస్‌ఎఫ్‌కు భూమిని బదిలీ చేశామన్నారు. మరో 45రోజుల్లో ఈ పక్రియ

-మిగతా 2 లో

## దేశానికే ఆదర్శంగా తెలంగాణ
# విద్యావిధానం

**విద్యార్థులకు రూ.వెయ్యి కోట్లతో 9 రకాల వస్తువులతో ఎడ్యుకేషన్ కిట్**

- నాణ్యత లేకుంటే ఆ కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టి బొక్కలో వేస్తాం
- ఉత్తమ టీచర్లకు జూన్ 2న, డిసెంబర్ 9న సన్మానం
- ఏటా 500 మంది ఉపాధ్యాయులను విదేశాలకు పంపిస్తాం
- విద్యా వారోత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- క్యూర్ పరిధిలో రూ.1700 కోట్లతో విద్యాసంస్థల్లో మౌలిక వసతుల అభివృద్ధి

**హైదరాబాద్ మే11 (నేటి దర్శిని)**
తెలంగాణ విద్యావిధానాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్ది ముందుకు సాగుదామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ప్రవేశపెట్టబోతున్నామని స్పష్టం చేశారు. టెన్త్ తర్వాత విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారనీ, దాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. సోమవారం హైదరాబాద్‌లోనీ ఎల్బీ స్టేడియంలో విద్యా వారోత్సవాలను సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించారు. అందులో భాగంగా ఔటర్ రింగ్ రోడ్ లోపల క్యూర్ పరిధిలోని విద్యా సంస్థల్లో రూ.1700 కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూవిద్యాసంస్థలు, యూనివర్సిటీలు విద్యను నిర్లక్ష్యం చేస్తే తెలంగాణ సమాజం

-మిగతా 2 లో





## జవాబుదారీదనం లేని ప్రధాని ప్రసంగం

- ఇలాంటి వారు దేశాన్ని నడపడం కష్టం
- ప్రజలు ఏం కొనాలో.. ఏం కొనకూడదో చెప్పే పరిస్థితికి మోదీ వచ్చారు
- ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు

2 లో



## సర్‌తో ఫలితాలు
# తారుమారు!

- 31 స్థానాల్లో బీజేపీ మెజారిటీ కన్నా సర్‌లో తొలగించిన ఓట్లే ఎక్కువ
- సుప్రీంకోర్టుకు తెలిపిన తృణమూల్
- దీనిపై కొత్తగా పిటిషన్లు దాఖలు చేయొచ్చని కోర్టు సూచన

2 లో



## బండి భగీరథ్ కేసుపై
# సిట్ ఏర్పాటు

- తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపిన కేసు
- సమగ్రంగా విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు
- తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు

**హైదరాబాద్ మే11 (నేటి దర్శిని)**
తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడి కేసులో ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈ కేసును సమగ్రంగా విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేస్తూ తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు ప్రస్తుతం రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ కేసు సున్నితమైనది కావడంతో దర్యాప్తును మహిళా ఐపీఎస్ అధికారిణి పర్యవేక్షణలో కొనసాగించాలని డీజీపీ నిర్ణయించారు.

-మిగతా 2 లో

# విచారణకు సహకరించండి



- దోషులు ఎవరైనా చట్టం ముందు తప్పించుకోలేరు
- బీసీ అంశాన్ని రాజకీయంగా వాడుకోవడం సరికాదు
- తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- బండి సంజయ్ కుమారుడి వ్యవహారంపై మంత్రి పొన్నం ప్రభాకర్


2

## సాధారణ జవాన్లతో
# అగ్నివీర్లు సమానం కాదు

- ఒకే విధమైన 'డెత్ బెనిఫిట్స్' రావు: కేంద్రం

**న్యూఢిల్లీ:**
అగ్నివీర్లు.. సాధారణ సైనికులతో సమానం కాదని, ఇద్దరికీ ఒకే విధమైన 'డెత్ బెనిఫిట్స్' ఉండవని కేంద్రం స్పష్టం చేసింది. పాకిస్థాన్ కాల్పుల్లో మరణించిన అగ్నివీర్ తల్లి దాఖలు చేసిన పిటిషన్‌పై కేంద్రం అఫిడవిట్ దాఖలు చేయగా, పై విషయాన్ని దాంట్లో పేర్కొన్నది. సాయు ధ దళాల్లో 'అమరవీరుడు' అనే పదాన్ని ఉపయోగించరని కూడా కేంద్రం తెలిపింది.

-మిగతా 2 లో





## అన్నాడీఎంకేలో
# అసమ్మతి చిచ్చు!

- ఈపీఎస్ రాజీనామాకు వైరి వర్గం డిమాండ్

**చెన్నై మే11 (నేటి దర్శిని)**
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐఏడీఎంకే ఘోర పరాజయం నేపథ్యంలో ఆ పార్టీలో కొత్తగా అసమ్మతి సంకేతాలు వెలువడ్డాయి. పార్టీ అధినేత ఎడప్పాడి కే పళనిస్వామి రాజీనామా చేయాలని కొందరు ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పార్టీలోని కొన్ని వర్గాల నుంచి ఒత్తిడి పెరుగుతున్నప్పటికీ రాజీనామా చేయడానికి ఈపీఎస్ సుముఖంగా లేరని ఆ వర్గాలు తెలిపాయి.పార్టీ ఉన్నత వర్గాల సమాచారం ప్రకారం సీనియర్ పార్టీ నాయకుడు సీవీ షణ్ముగంతో విధేయంగా ఉన్న ఎమ్మెల్యేలు పలువురు

-మిగతా 2 లో

## ఎవరి ఒత్తిళ్లు,
# ఆంక్షలకు తలొగ్గం

**అణు పరీక్షల ద్వారా ఇప్పటికే భారత్ సత్తా చాటాం**



- చంద్రయాన్ ప్రాజెక్టులో రోవర్ దిగేచోటును శివశక్తి పాయింట్ అని పేరు పెట్టాం
- 75 ఏళ్ల సోమనాథ్ మహాదేవ్ ఆలయ పునర్నిర్మాణంపై 'అమృత్ మహోత్సవం'
- స్మారక నాణెం విడుదల చేసిన ప్రధాని

**న్యూఢిల్లీ: మే11 (నేటి దర్శిని)**
ప్రపంచంలోని ఎవరి ఒత్తిళ్లు, ఆంక్షలకు భారత్ తలొగ్గదని నిరూపించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అటల్ నేతృత్వంలో భారత్ సత్తా అంటే ప్రపంచానికి ఏమిటో చూపించామని గుర్తు చేశారు. గుజరాత్‌లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన సోమనాథ్ మహాదేవ్ ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. వేదికపై నుంచి 75 ఏళ్ల పునర్నిర్మాణానికి గుర్తుగా ప్రత్యేక పోస్టల్ స్టాంపుతో పాటు 75 రూపాయల స్మారక నాణేన్ని ప్రధాని విడుదల చేశారు.

-మిగతా 2 లో

## కార్మికుల సంక్షేమమే
# ప్రజాపాలన లక్ష్యం

- వివిధ రంగాల్లో వారి స్థితిగతులను మెరుగు పరుస్తాం
- వారి జీవన ప్రమాణాలను మరింతగా పెంచుతాం
- కనీస వేతనాల సవరణపై కేబినెట్ సబ్ కమిటీ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్ మే11 (నేటి దర్శిని)**
తెలంగాణ రాష్ట్రంలోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల స్థితిగతులను మెరుగు పరిచేందుకు, వారికి మెరుగైన జీవన ప్రమాణాలను కల్పించేందుకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో కనీస వేతనాల సవరణపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యులు

-మిగతా 2 లో

# ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చిన ఢిల్లీ క్యాపిటల్స్!

మొదటి తరువాయి

కొనసాగుతోంది. మరోవైపు టోర్నీలో ఐదో విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ పాయింట్స్ టేబుల్‌లో ఏడో ప్లేసుకు చేరుకుంది. ప్లే ఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 210/5 పరుగులు చేసింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (59), ప్రియాన్ష్ ఆర్యా (56) హాఫ్ సెంచరీలు సాధించారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ అనూహ్య విజయం అందుకుంది. టాప్ ఆర్డర్ బ్యాటర్లు విఫలమైనా.. మిగతా వారంతా తలా ఓ చేయి వేయడంతో విజయం సాధించింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయని కెప్టెన్ అక్షర్ పటేల్.. ఈ మ్యాచులో రాణించాడు. 30 బంతుల్లో 56 పరుగులు స్కోరు చేశాడు. డేవిడ్ మిల్లర్ సైతం 28 బంతుల్లో 51 రన్స్ చేసి.. డీసీని విజయం దిశగా తీసుకెళ్లాడు. అశుతోష్ శర్మ (10 బంతుల్లో 24 రన్స్), మాధవ్ తివారీ (8 బంతుల్లో 18 రన్స్ నాటౌట్), అకబ్ నబీ (2 బంతుల్లో 10 రన్స్) బ్యాట్ ఝుళిపించడంతో డీసీ సరిగ్గా 19 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేజ్ చేసింది. ఈ విజయంతో మిణుకుమిణుకు మంటున్న ప్లే ఆఫ్స్ ఆశలను డీసీ సజీవంగా ఉంచుకుంది. డీసీ మిగిలిన రెండు మ్యాచులలో గెలిస్తే ఆ జట్టు ఖాతాలో 14 పాయింట్లు చేరనున్నాయి. అప్పుడు నెట్ రన్ రేట్ ఆధారంగా డీసీ ముందంజ వేసే అవకాశం ఉంది. మరోవైపు పంజాబ్ కింగ్స్.. ప్లే ఆఫ్స్‌కు ముందు అనూహ్యంగా తడబడుతోంది. తొలి ఏడు మ్యాచులలో పరాజయం ఎరుగని ఆ జట్టు.. ఆ తర్వాత వరుసగా నాలుగింట్లో ఓడిపోయింది. అయినా 13 పాయింట్లతో టేబుల్‌లో నాలుగో ప్లేసులో ఉంది.

## బెంగాల్‌నూతన ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటి తరువాయి

పూర్తవుతుందన్నారు. కేంద్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆయుష్మాన్ భారత్' పథకంతో పాటు ఇతర పథకాలనూ రాష్ట్రంలో అమలు చేయనున్నట్లు ప్రకటించారు. బెంగాల్లో తాము అమలు చేయనున్న అనేక సంక్షేమ పథకాలను సువేందు అధికారి నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం వెల్లడించింది. అందులో జూన్ 1నుంచి రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ల్పించనున్నట్లు ప్రకటించింది. దీనివల్ల ప్రజా రవాణాపై ఆధారపడే లక్షలాదిమంది మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు ప్రయోజనం పొందుతారని అధికారులు పేర్కొన్నారు. పెరుగుతున్న జీవన వ్యయాల నేపథ్యంలో కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. జూన్ 1నుంచి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పథకం ప్రారంభమైనప్పటికీ.. రాష్ట్రంలో ప్రస్తుతం అమల్లో ఉన్న సామాజిక సంక్షేమ పథకాలూ కొనసాగుతాయని స్పష్టం చేశారు. పాఠశాలల్లో ఉద్యోగాల భర్తీకి వయో పరిమితిని ఐదేళ్లు పొడిగించే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో హామీ ఇచ్చిన విధంగా ఇతర పథకాలనూ త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చినట్లుగా.. పాఠశాలల్లో ఉద్యోగాల భర్తీకి వయో పరిమితిని ఐదేళ్లు పొడిగించే ప్రతిపాదనకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపిందని సువేందు పేర్కొన్నారు. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీ చేసిన జూన్ 2025 జనగణన సర్క్యులర్‌ను గత ప్రభుత్వం విస్మరించిందని.. దానిని తక్షణమే అమలు చేసేలా మంత్రివర్గం నిర్ణయం తీసుకుందన్నారు.

## బండి భగీరథ్ కేసుపై సిట్ ఏర్పాటు

మొదటి తరువాయి

బాధితురాలు బాలిక కావడం, ఈ కేసులో ఉన్న ఆరోపణల తీవ్రత దృష్ట్యా విచారణలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సిట్ బృందం ఇప్పటికే కేసుకు సంబంధించిన ఆధారాలను సేకరించే పనిని ప్రారంభించినట్లు సమాచారం. పోలీసులు బాలిక స్టేట్మెంట్ను చట్టపరమైన నిబంధనల ప్రకారం రికార్డ్ చేశారు. ఈ ప్రకటన ఆధారంగా మరిన్ని అంశాలను వెలికి తీసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. విచారణలో భాగంగా సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా, డిజిటల్ ఆధారాలు కూడా పరిశీలించే అవకాశముంది.

పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

ఈ ఘటనపై హైదరాబాద్ పరిధిలోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో భగీరథ్పై కేసు నమోదు చేశారు. బాలిక ఫిర్యాదు, ప్రాథమిక ఆధారాల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు వెలుగులోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. పోలీసులు పోక్సో చట్టం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం. బాలికకు సంబంధించిన కేసు కావడంతో చట్టపరమైన ప్రక్రియలను అత్యంత జాగ్రత్తగా అమలు చేస్తున్నారు.

## సాధారణ జవాన్లతో అగ్నివీర్లు సమానం కాదు

మొదటి తరువాయి

వారి కుటుంబ సభ్యులకు అందే పెన్షన్ ప్రయోజనాల విషయంలో సాధారణ సైనికులతో సమానంగా అగ్నివీర్లకు బెనిఫిట్స్ ఉండవని కేంద్రం బాంబే హైకోర్టుకు తెలియజేసింది. గత ఏడాది 'ఆపరేషన్ సిందూర్'లో పాకిస్థాన్ సైన్యం జరిపిన మోర్టార్ దాడుల్లో పూంచ్‌లో మురళీ నాయక్ అనే అగ్నివీర్ వీరమరణం పొందాడు. స్వల్పకాలిక నియామక పథకం కింద చేరిన 'అగ్నివీర్ల' కుటుంబాలకు దీర్ఘకాలిక పెన్షన్, ఇతర సంక్షేమ ప్రయోజనాల్ని కేంద్రం నిరాకరిస్తున్నదని మురళీ నాయక్ తల్లి కోర్టును ఆశ్రయించింది.

## అన్నాడీఎంకేలో అసమ్మతి చిచ్చు!

మొదటి తరువాయి

మాజీ మంత్రులతో కలసి వరుసగా నాలుగు ఎన్నికల ఓటముల తర్వాత ఆయన నాయకత్వాన్ని ఇకపై అంగీకరించడానికి సిద్ధంగా లేమని ఈపీఎస్‌కు తెలియచేశారు. ఏప్రిల్ 23న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే 234 స్థానాలకు గాను కేవలం 47 స్థానాలను గెలుచుకుంది.

## కార్మికుల సంక్షేమమే ప్రజాపాలన లక్ష్యం

మొదటి తరువాయి

వేం నరేందర్ రెడ్డి, లేబర్ కమిషనర్ దాసరి హరి చందన, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణలో వేతనాల సవరణ శాస్త్రీయంగా ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా దేశంలోని ఇతర ప్రధాన రాష్ట్రాల్లో అమలవుతున్న కనీస వేతనాల విధానాలను కమిటీ కూలంకషంగా పరిశీలించింది. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా తీసుకురానున్న నూతన 'లేబర్ కోడ్' అంశాల ప్రభావం ఎలా ఉండబోతోందనే దానిపై సుదీర్ఘంగా చర్చించారు. కార్మికుల వేతనాలను కేవలం అంకెల్లో కాకుండా, వారి వాస్తవ అవసరాలకు అనుగుణంగా సవరించాలని కమిటీ నిర్ణయించింది. ప్రస్తుతం పెరుగుతున్న ధరలు, జీవన వ్యయానికి అనుగుణంగా వేతనాలు ఉండాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. దేశంలోని అత్యుత్తమ వేతన నమూనాలను తెలంగాణలో అమలు చేయాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని కేబినెట్ సబ్ కమిటీ అభిప్రాయ పడింది. తెలంగాణను కార్మికుల పక్షపాతి రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఉప ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. త్వరలోనే అన్ని వర్గాల అభిప్రాయాలను క్రోడీకరించి, కార్మికులకు మేలు చేకూర్చే విధంగా కనీస వేతనాల సవరణపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది అసంఘటిత, సంఘటిత రంగ కార్మికులకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

# దేశానికే ఆదర్శంగా తెలంగాణ విద్యావిధానం

మొదటి తరువాయి

బలహీనపడుతుందని వివరించారు. పేదలకు న్యాయమైన విద్య, సాంకేతిక నైపుణ్యాన్ని అందించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. రాష్ట్రంలోని తండాలు, గూడేలు, మారుమూల గ్రామాల్లోని పేదలు, దళితులు, గిరిజనులకు నాణ్యమైన విద్యను అందించాలని విద్యాశాఖను తన దగ్గర ఉంచుకున్నానని అన్నారు. 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 19 లక్షల విద్యార్థులు చదువుకుంటున్నారని చెప్పారు.

1.5 లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని చెప్పారు. 12 వేల ప్రయివేటు స్కూళ్లలో 38 లక్షల మంది చదువుతున్నారని వివరించారు. ప్రయివేట్ స్కూళ్లలో ఉన్న గొప్పతనం ఏమిటీ, ప్రభుత్వ స్కూళ్లలో ఉన్న లోపం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యాశాఖకు ఎనిమిది శాతం నిధులను కేటాయించామన్నారు. దశల వారీగా విద్యకు 15 శాతం నిధులను కేటాయించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ విద్యలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా నిలబట్టడమే లక్ష్యమని ప్రకటించారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని అన్నారు. 25 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులను విద్యా విధానం పరిశీలనకు ఫిన్లాండ్‌కు పంపించామని వివరించారు. అత్యుత్తమ ప్రదర్శన కనపర్చిన ఉపాధ్యాయులను ఎంపిక చేసి 500 మందిని విదేశాలకు పంపిస్తామన్నారు. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను గుర్తించే టీచర్లను అభినందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ రెండున, తెలంగాణ తల్లి జన్మదినం డిసెంబర్ తొమ్మిదిన ఉత్తమ టీచర్లకు సన్మానం చేస్తామని వివరించారు. పేద విద్యార్థులు ఆర్థాకలితో పాఠశాలలకు వస్తున్నారనీ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందిస్తామని చెప్పారు. పాఠశాల విద్యార్థులకు పాలు, రాగిజావ అందిస్తామన్నారు. కొడంగల్‌లో పైలట్ ప్రాజెక్టుగా పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ అద్భుతంగా అందిస్తున్నామని అన్నారు.

ప్రభుత్వం పాఠశాల్లో చదవే విద్యార్థులు తమ పిల్లలతో సమానమని చెప్పారు. తల్లిదండ్రుల్లా తమ ప్రభుత్వం విద్యార్థులను జాగ్రత్తగా చూసుకుంటుందని వివరించారు. విద్యాశాఖపైన పెట్టే ఖర్చును భవిష్యత్తు తరాల పెట్టుబడిగా భావిస్తున్నామని చెప్పారు. 100 నియోజకవర్గాల్లో 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను రూ. 200 కోట్లతో నిర్మిస్తున్నామని వివరించారు. పేద బిడ్డలు ధైర్యంగా వాటిలో చదువుకున్నామని చెప్పాలన్నదే తన ధ్యేయమని చెప్పారు. పాఠశాలలు టీచర్లు, ఐఏఎస్‌లు, రాజకీయ నాయకుల కోసం కాదనీ, పేద విద్యార్థుల కోసం, వారి సంక్ష??అమం కోసమని అన్నారు. ఏ నిర్ణయమైనా వెనకడుగు వేయకుండా తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఇచ్చే ఎడ్యుకేషన్ కిట్ నాణ్యతను తాను స్వయంగా పరిశీలించానని అన్నారు. ఎడ్యుకేషన్ కిట్ కోసం రూ. వెయ్యి కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. నాణ్యమైన వస్తువులు రాకపోతే తక్షణమే ప్రజా ప్రతినిధుల దృష్టికి తేవాలని సూచించారు. నాణ్యత లేని వస్తువులను సరఫరా చేస్తే కంపెనీలను బ్లాక్ లిస్టులో చేరుస్తామనీ, వారిని బొక్కలో వేయించే బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. పుస్తకాలు, నోట్ పుస్తకాలు సరైన సమయంలో విద్యార్థులకు చేరాలన్నారు. పాఠశాల ప్రారంభమయ్యే రోజే విద్యార్థులకు ఒక జత బట్టలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మరో జత నెలాఖారున ఇవ్వాలని చెప్పారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకూ నూటికి నూరు శాతం మార్కులు రావాలన్నదే తన స్వప్నమని అన్నారు. టీచర్లకు మొదటి తారీఖున జీతంతో పాటు మౌలిక సదుపాయలు కల్పించే బాధ్యత తనదని చెప్పారు.

ప్రభుత్వ టీచర్లది ఉద్యోగం కాదనీ, భావోద్వేగమనీ, అది బరువు కాదనీ బాధ్యత అని అన్నారు. 19 లక్షల మంది విద్యార్థుల కుటుంబాల భవిష్యత్తు ప్రభుత్వ ఉపాధ్యాయుల చేతిలో ఉందన్నారు. పేద విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కండ్లలో ఆనందం చూడాలంటే టీచర్లు ఒక గంట అదనంగా పని చేయాలని కోరారు. విద్యాశాఖకు మంత్రి లేరని కొందరు మాట్లాడుతున్నారనీ, సమీక్ష సమయంలో తనను ముఖ్యమంత్రిగా కాకుండా విద్యా శాఖ మంత్రిగా చూడాలని కోరారు. మంచి విద్యను అందించాలనీ, ఉత్తమ పౌరులను తయారు చేయాలని సూచించారు. త్వరలోనే విద్యా శాఖలో మరిన్ని మంచి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, సలహాదారులు కె కేశవరావు, హర్కర వేణుగోపాల్, విహెచ్, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పి శ్రీపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, నవీన్ యాదవ్, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు .

## సర్‌తో ఫలితాలు తారుమారు!

-31 స్థానాల్లో బీజేపీ మెజారిటీ కన్నా సర్‌లో తొలగించిన ఓట్లే ఎక్కువ
-సుప్రీంకోర్టుకు తెలిపిన తృణమూల్
-దీనిపై కొత్తగా పిటిషన్లు దాఖలు చేయొచ్చని కోర్టు సూచన



కోల్‌కతా

పశ్చిమ బెంగాల్‌లో 'సర్' ప్రక్రియ.. బీజేపీ ఎన్నికల విజయానికి దోహదపడిందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 31 స్థానాల్లో బీజేపీ సాధించిన ఓట్ల మెజారిటీ కన్నా.. 'సర్' పేరుతో తొలగించినవే ఎక్కువగా ఉన్నాయని తాజాగా గణాంకాలు బయటకు వచ్చాయి. బెంగాల్ వ్యాప్తంగా కేంద్రం చేపట్టిన 'సర్' ప్రక్రియ ఎన్నికల ఫలితాల్నే తారుమారు చేసిందని మాజీ సీఎం, తృణమూల్ నాయకురాలు మమతా బెనర్జీ ఆరోపిస్తున్నారు. ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టులో తృణమూల్ సోమవారం తన వాదనను వినిపిస్తూ, 'సర్' ఓట్ల తొలగింపు పలు నియోజకవర్గాల్లో అసెంబ్లీ ఎన్నికల్ని గణనీయంగా ప్రభావితం చేసిందని తెలిపింది. ఈ వాదనను ఈసీ వ్యతిరేకించగా, ఈ అంశంపై కొత్తగా పిటిషన్ దాఖలు చేయాలని మమతా బెనర్జీకి ధర్మాసనం సూచించింది. సోమవారం సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ అంశంపై విచారణ చేపట్టింది. తృణమూల్ నాయకుడు కల్యాణ్ బెనర్జీ వాదనలు వినిపిస్తూ, ఒక స్థానంలో విజేతకు లభించిన ఆధిక్యం, తొలగించిన ఓటర్ల సంఖ్య కంటే తక్కువగా ఉంటే.. ఇది న్యాయసమీక్ష అర్హమైనదిగా జస్టిస్ బాగ్చి గతంలో చేసిన వ్యాఖ్యను ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. 'చాలా చోట్ల ఓట్ల తొలగింపు.. అభ్యర్థి ఓటమికి కారణమైన ఓట్ల తేడాకు సమానంగా ఉంది. ఒక నియోజకవర్గంలో ఒక అభ్యర్థి కేవలం 862 ఓట్ల తేడాతో ఓడిపోయాడు. అక్కడ 'సర్' పేరుతో 5,432 ఓట్లను తీసేశారు. తృణమూల్, బీజేపీకి మధ్య 32 లక్షల ఓట్ల తేడా కనపడగా, అప్పిలేట్ ట్రిబ్యునల్స్‌లో 35 లక్షల అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి' అని కల్యాణ్ బెనర్జీ సుప్రీం కోర్టుకు తెలియజేశారు.

## జవాబుదారీదనం లేని ప్రధాని ప్రసంగం

- ఇలాంటి వారు దేశాన్ని నడపడం కష్టం
- ప్రజలు ఏం కొనాలో.. ఏం కొనకూడదో చెప్పే పరిస్థితికి మోదీ వచ్చారు
- ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు



న్యూఢిల్లీ,

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. మోదీ జవాబుదారీతనాన్ని కోల్పోయారని అన్నారు. ప్రజలు ఏం కొనాలో.. ఏం కొనకూడదో చెప్పే పరిస్థితికి మోదీ వచ్చారంటూ మండిపడ్డారు. తెలంగాణ సభలో మోదీ చెప్పినవి ప్రబోధాలు కావని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు అని అన్నారు. రాజీపడిన ప్రధాని మోదీ.. దేశాన్ని నడపడం కష్టమన్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో సోమవారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ప్రతిసారీ బాధ్యతను ప్రజలపైనే నెట్టేస్తున్నారని, ఆయన మాత్రం జవాబుదారీతనం నుంచి తప్పించుకు తిరుగు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై తీవ్రంగా ఉందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్, యూరియా ధరలు అమాంతం పెరిగాయని తెలిపారు. రెండు నెలల నుంచి ప్రజలపై భారం పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, యుద్ధం కారణంగా వచ్చే నష్టాన్ని కేంద్రమే భరిస్తోందని వెల్లడించారు. క్లిష్ట సమయంలో దేశ ప్రజలు పెట్రోల్, డీజిల్ పరిమితంగా వినియోగించాలని కోరారు. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని.. వర్క్‌ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ మీటింగ్‌లు పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా రవాణాను వినియోగించాలన్నారు. ఇవన్నీ కూడా ప్రజలను అప్రమత్తం చేసేవిగా లేవని రాహుల్ అన్నారు. కేవలం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నమని అన్నారు.

## ఎవరి ఒత్తిళ్లు, ఆంక్షలకు తలొగ్గం

మొదటి తరువాయి

ఆధ్యాత్మిక కార్యక్రమాల అనంతరం ప్రధాని సద్భావన మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. "సోమనాథ్ దేవాలయ అభివృద్ధిలో శివుడి ఆశీస్సులు ఉన్నాయి. సోమనాథ్ దేవాలయ రూపురేఖలు పూర్తిగా మారుతున్నాయి. 1951లో సోమనాథ్ దేవాలయ పునర్నిర్మాణం చేపట్టాం. భారత్ తన ప్రాచీన సంస్కృతిని, వారసత్వాన్ని కూడా పరిరక్షించుకుంటుంది. సోమనాథ్ పునర్నిర్మాణ పనుల ద్వారా దీన్ని ప్రపంచానికి చాటాం. భారత్ అంటే వేల ఏళ్ల ఆధ్యాత్మిక చైతన్యం కలిగిన దేశం. అసత్యంపై ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందని మన పూర్వీకులు నిరూపించారు. 1998 మే 11న ఇదేరోజు పోఖ్రాన్ లో అణు పరీక్షలు చేపట్టాం. 1998లో అణు పరీక్షల ద్వారా భారత్ సత్తా చాటాం. అప్పటి అణుపరీక్షలు చూసి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయాయి. అణు పరీక్షల తర్వాత అనేక ఆంక్షలు విధించి ఇబ్బంది పెట్టారు. మనం ఎవరి ఆంక్షలకు తలొగ్గలేదు ధైర్యంగా నిలబడ్డాం. 1998 మే 13న మరో రెండు అణు పరీక్షలు నిర్వహించాం. అటల్ నేతృత్వంలో భారత్ సత్తా అంటే ప్రపంచానికి ఏమిటో చూపించాం. భారత్ ఎవరి ఒత్తిళ్లు, ఆంక్షలకు తలొగ్గదని నిరూపించాం. చంద్రయాన్ ప్రాజెక్టులో రోవర్ దిగేచోటును శివశక్తి పాయింట్ అని పేరు పెట్టాం. శివుడికి, చంద్రుడికి అవినాభావ సంబంధం ఉంది. సోమనాథ్ దేవాలయ సంపదను గజనీ, ఖిల్జీ అనేకసార్లు దోచుకున్నారు. ఎన్ని సార్లు దాడులు చేసినా సోమనాథ్ దేవాలయం సగర్వంగా నిలబడింది. భారత్ ఆధ్యాత్మిక శక్తి గురించి విధ్వంసకారులకు తెలియదు." అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. సోమనాథ్ ఆలయంలో నిర్వహిస్తున్న 'అమృత్ మహోత్సవంలో' ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. సోమనాథ్ ఆలయంలో ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 'అభిషేకం', 'ధ్వజ పూజ'తో పాటు 'మహా పూజ'లో ఆయన పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా భారత వాయుసేనకు చెందిన 'సూర్యకిరణ్' టీమ్ నిర్వహించిన సాహసోపేతమైన విన్యాసాలు అబ్బురపరిచాయి. అనంతరం సోమ్ నాథ్ ఆలయ పునర్నిర్మాణానికి నాంది పలికిన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత ఆలయ ప్రాంగణంలో జరిగే కుంభాభిషేక క్రతువులో ప్రధాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘ్వి కూడా పాల్గొన్నారు. అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన భారీ రోడ్‌షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సోమనాథ్ వీధులు మోదీ నామస్మరణతో మారుమోగాయి. హెలిప్యాడ్ నుంచి వీర్ హమీర్జీ సర్కిల్ వరకు సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల మేర సాగిన ప్రధాని రోడ్‌షోకు జనం భారీగా తరలివచ్చారు. దారిపొడవునా జాతీయ జెండాలు ఊపుతూ, నినాదాలు చేస్తూ ప్రధానికి ఘనస్వాగతం పలికారు. రోడ్‌షోలో భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. బెంగాల్‌కు చెందిన జానపద కళాకారులు తమ సంప్రదాయ నృత్యాలతో రోడ్‌షోలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. 1951లో భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ పునర్నిర్మిత ఆలయాన్ని ప్రారంభించారు. ఆ చారిత్రక ఘట్టానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ అమృత్ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

## విచారణకు సహకరించండి

-దోషులు ఎవరైనా చట్టం ముందు తప్పించుకోలేరు
-బీసీ అంశాన్ని రాజకీయంగా వాడుకోవడం సరికాదు
-తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం అండగా ఉంటుంది
-బండి సంజయ్ కుమారుడి వ్యవహారంపై మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్

కేంద్ర సహాయ హోంమంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడిపై వచ్చిన ఆరోపణల విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి కక్షపూరిత ధోరణితో వ్యవహరించడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులే ముందుకు వచ్చి విచారణకు సహకరించాలని, కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ స్వయంగా తన కుమారుడిపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరపాలని కోరాల్సిందని అన్నారు. సానుభూతి కోసం కుట్ర ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. అమ్మాయి తనను కలిసిందా లేదా, ఆమెతో బాబు తిరిగాడా లేదా వంటి అంశాలపై నిజానిజాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ముందుగా తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాల్సిన బాధ్యత సంబంధిత వారిపైనే ఉంటుందని వ్యాఖ్యానించారు. చట్టం తన పని తాను చేసుకునేలా సహకరించాలని, తెలంగాణ ప్రభుత్వం ఎవరి పట్ల వివక్ష చూపదని తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డల భద్రత ప్రభుత్వ బాధ్యత అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. మున్నూరు కాపు సంఘ నాయకులు వివక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నప్పటికీ, ఈ వ్యవహారాన్ని కులం లేదా రాజకీయ కోణంలో చూడడం సరికాదన్నారు. ఇందులో ఎవరినీ లక్ష్యంగా చేసుకుని బ్లేమ్ గేమ్ ఆడడం లేదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా డీజీపీతో మాట్లాడి విచారణకు ఆదేశాలు ఇచ్చారని మంత్రి వెల్లడించారు. మహిళా డీసీపీ ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతోందని, రాజకీయ ఒత్తిడులకు తావులేకుండా పూర్తిగా నిష్పక్షపాతంగా దర్యాప్తు జరుగుతుందని పేర్కొన్నారు. దోషులు ఎంతటి వారైనా చట్టం ముందు తప్పించుకోలేరని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు నిజంగా జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం వెనకడుగు వేయదని మంత్రి స్పష్టం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని విచారణను ప్రభావితం చేయాలని ప్రయత్నిస్తే ప్రజాస్వామ్యం అంగీకరించదన్నారు.

# ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి...

● ఉచిత శిక్షణ కేంద్రంలో స్టడీ మెటీరియల్ పంపిణీ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి



**తలకొండపల్లి,మే11(నేటి దర్శిని);** ఉచిత ఎస్సై శిక్షణా తరగతులను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తలకొండపల్లి పట్టణ కేంద్రంలో గత 20 రోజులుగా నిరంతరంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుంకిరెడ్డిబిఉచిత పోలీస్ శిక్షణ కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగం కోసం ప్రయత్నించే ప్రతి యువకుడి వెనుక ఒక కుటుంబం కల ఉంటుందని ఆయన అన్నారు. ఆకల నెరవేరాలంటే కేవలం కోచింగ్ తో పాటు నిరంతరం చదవడం, పరీక్షలపై అవగాహన పెంచుకోవడం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడం చాలా అవసరం అని తెలిపారు. చాలామంది విద్యార్థులు ప్రతిభ ఉన్నప్పటికీ సరైన సదుపాయాలు, వనరులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు పుస్తకాలు, మెటీరియల్ అందుబాటులో ఉండడం చాలా అవసరం, అందుకే అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా స్టడీ మెటీరియల్ అందిస్తున్నాం అని పేర్కొన్నారు. పోలీస్ ఉద్యోగం అనేది కేవలం వ్యక్తిగత విజయమే కాదు కుటుంబానికి గౌరవం తీసుకువచ్చే బాధ్యతయుతమైన స్థానం, అందుకే ప్రతి అభ్యర్థి సమయపాలన, క్రమశిక్షణ అలవాటు చేసుకుని లక్ష్యంపై దృష్టి పెట్టాలని అన్నారు. కష్టపడిన వారికి తప్పకుండా మంచి ఫలితం వస్తుందని అందరూ కూడా ఈ ఉచిత పోలీస్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని విజయవంతంగా ముందుకు సాగాలన్నారు. ఈ శిక్షణ శిబిరం నుండి ప్రతి ఒక్కరూ కూడా ఉద్యోగం సాధించి 100% శిక్షణ శిబిరాన్ని విజయవంతం గా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ బృందంతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని సభ విజయవంతం పట్ల హర్షం

– బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి



**మిడ్జిల్ మే 11, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో ఆదివారం జరిగిన ప్రధాని నరేంద్రమోడీ బహిరంగ సభ దిగ్విజయం కావడం పట్ల బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.సభలో ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగం కార్యకర్తలకు ఎంతో స్ఫూర్తినిచ్చింది అని అన్నారు.ప్రధాని ఇచ్చిన స్ఫూర్తితో రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారమే లక్ష్యంగా పని చేస్తారని తెలిపారు.ప్రధాని సభకు మహబూబ్ నగర్ జిల్లా నలుమూలల నుంచి తరలి వచ్చి ప్రధాని సభను విజయవంతం చేసిన కార్యకర్తలు,అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా నాయకులకు, మండల నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# పట్టుదల క్రమశిక్షణ ఉంటే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చు: ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మంత్రి కొండ సురేఖ

- మనపై మనకు నమ్మకం ఉన్నప్పుడే లక్ష్యాలు సాధ్యం
- విద్యార్థులు ఎప్పుడూ పాజిటివ్ థింకింగ్‌తో ముందుకు సాగాలి
- సోషల్ మీడియాకు దూరంగా ఉంటేనే ఫోకస్ పెరుగుతుంది
- ప్రభుత్వ పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలి
- ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి చదివించాలి
- అంబేద్కర్ చెప్పిన 'పే బ్యాక్ టు సొసైటీ' భావన అలవర్చుకోవాలి
- చదువు వ్యక్తిగత అభివృద్ధికే కాదు.. సమాజ సేవకు దోహదం చేయాలి
- శ్రీయాంశ్ భవిష్యత్తులో వరంగల్‌కు మరింత పేరు తీసుకురావాలి






**ఉమ్మడి వరంగల్, మే 11(నేటి దర్శిని బ్యూరో):** ప్రభుత్వ విద్యాసంస్థలలో చదివి ప్రతిభ చాటుతున్న విద్యార్థులు మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు.జీవితంలో ముందుకు వెళ్లాలంటే మనకోసం మనమే భవిష్యత్తు కోసం లక్షాన్ని ఏర్పరచుకోవాలని మనపై మనకు నమ్మకం ఉన్నప్పుడే అనుకున్నదిసాధించగలుగుతామని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉర్సు గుట్ట ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన యంగ్ అచీవర్స్ సన్మాన కార్యక్రమంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను రాష్ట్ర పర్యటక, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సన్మానం చేశారు. పదో తరగతిలో 550కు పైగా మార్కులు, ఇంటర్‌లో 980కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి, వారికి సర్టిఫికెట్లు అందజేశారు.అలాగే అతి చిన్న వయసులోనే ఎమర్జింగ్ చెస్ చాంపియన్షిప్ లో రెండు ప్రపంచ రికార్డులు సృష్టించిన కొండా శ్రీయాంశ్ మురళీకృష్ణ పటేల్‌ను ప్రత్యేకంగా అభినందించి ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ విద్యార్థుల విజయాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కష్టానికి ప్రతిఫలమని అన్నారు. ఈ రోజు విద్యార్థులు సాధించిన మార్కులు చూసి తల్లిదండ్రులు ఎంతో గర్వపడుతున్నారు. మీ కోసం వారు కన్న కలలను మీరు నెరవేర్చాలన్నారు. కలలు కనండి.. ఆ కలలు నిజమయ్యేలా అహర్నిశలు కష్టపడాలని ఎంపీ సూచించారు. కడియం ఫౌండేషన్ ద్వారా 2016 నుంచే ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచడమే లక్ష్యంగా మోటివేషన్ కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు.ఔటర్ మోటివేషన్, ఇన్నర్ మోటివేషన్ అని రెండు రకాలుగా ఉంటాయని, జీవితంలో ముందుకు వెళ్లాలంటే మనకోసం మనమే భవిష్యత్తు కోసం లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలనీ,మనపై మనకు నమ్మకం ఉన్నప్పుడే అనుకున్నదిసాధించగలుగుతాం అని చెప్పారు. విద్యార్థులు ఎప్పుడూ పాజిటివ్ థింకింగ్‌తో ఉండాలని, అనుకున్నది పట్టుదలతో సాధించాలని సూచించారు.ఇంటర్మీడియట్ పూర్తయ్యాక తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ, ఇంతకుముందు ఎలా కష్టపడి చదివారో అదే చిత్తశుద్ధితో జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు. జీవితంలో విజయాన్ని సాధించాలంటే క్రమశిక్షణ చాలా అవసరం. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకునే వరకు కష్టపడాలన్నారు. చదువు అనేది వ్యక్తిగత అభివృద్ధికే కాదు.. సమాజానికి సేవ చేసే స్థాయికి తీసుకెళ్లాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పిన "పే బ్యాక్ టు సొసైటీ" భావనను ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని, సమాజానికి తమ వంతు సహకారం అందించాలని సూచించారు. వచ్చే అకాడమిక్ ఇయర్‌లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఆర్థిక పరిస్థితులు బాగాలేని విద్యార్థులను గుర్తించి, వారిని పాఠశాలల్లో చేర్పించి ఉత్తీర్ణత దిశగా తీర్చిదిద్దాలని అధికారులకు, ఉపాధ్యాయులకు ఎంపీ సూచించారు.అలాగే చెస్‌లో ప్రపంచ రికార్డులు సాధించిన శ్రీయాంశ్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి వరంగల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. బాబుకు నా ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని,ఇక్కడికి వచ్చిన ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ కుమార్, డిఇఓ బి. రంగయ్య నాయుడు, డి ఎం అండ్ హెచ్ ఓ సాంబయ్య, డివైస్ ఓ బాలగంగాధర్, ఆర్డీవో సుమ, డి ఆర్ ఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మందుబాబులకు ఎస్సై లెనిన్ తీవ్ర హెచ్చరిక

● ప్రభుత్వ కార్యాలయాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు.




**మిడ్జిల్, మే11, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** బాలానగర్ మండలంలోని 37 గ్రామపంచాయతీల పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల ఆవరణల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై లెనిన్ సోమవారం హెచ్చరించారు.ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, పంచాయతీ కార్యాలయాలు, రైతు వేదికలు, పశు వైద్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణల్లో యువత మద్యం సేవిస్తూ పోలీసులకు పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.వేసవి కాలంలో ఇటీవల కొంతమంది యువకులు ప్రభుత్వ కార్యాలయాల వద్ద మద్యం సేవించి, ఖాళీ సీసాలు పగులగొట్టి వెళ్లిపోతున్నారని, దీంతో కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తప్పు చేసిన వారెవరైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.తల్లిదండ్రులు తమ పిల్లలను రాత్రి 9 గంటల తర్వాత అవసరం లేకుండా బయటకు పంపవద్దని సూచించారు. మద్యం సేవించి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని ఎస్సై లెనిన్ తెలిపారు.

# హైమాక్స్ లైట్లు ప్రారంభం చేసిన

● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి






**మిడ్జిల్, మే 11, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** ఆత్మకూర్ మున్సిపల్ ఎలక్షన్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి బీసీ కాలనీ ఆరో వార్డులో తన సొంత ఖర్చులతో ఈరోజు ఐమాక్స్ లైటు ప్రారంభించడం జరిగింది,ఇంకా ముందు ఆత్మకూరులో అన్ని వార్డులో తన వంతు సాయం చేస్తూ అని అలాగే కేంద్ర ప్రభుత్వం సహకారంతో డీకే అరుణమ్మ గారి సహకారంతో కూడా ఆత్మకూరు అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ కౌన్సిలర్ పుల్లరి భరత్ జిందే జ్యోతి చెట్ల లలిత,జిల్లా నాయకులు కే ఆనంద్,ఆంజనేయులు ముదిరాజ్,పట్టణ అధ్యక్షుడు సురేష్ పుల్లరి రమేష్ అశోక్ భూపాల్ సమ్మద్ రాఘవేంద్ర రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మరియు బీసీ కాలనీ బిజెపికార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యా వారోత్సవాల కరపత్రం ఆవిష్కరణ




**నల్గొండ, మే11(నేటి దర్శిని):** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) నల్గొండలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, విద్యా వారోత్సవాల" కార్యక్రమాల కరపత్రం విడుదల వేడుక ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ మేయర్ బుర్రి చైతన్య రెడ్డి, ప్రత్యేక అతిథిగా 47 వ వార్డు కార్పొరేటర్ అబ్బ గోని కవిత విచ్చేసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె శ్రీనివాసరాజు మాట్లాడుతూ, ఈ విద్యా వారోత్సవాల కార్యక్రమ రూపకల్పన చేయడం జరిగిందని, ఈ మొదటి రోజున కరపత్రాన్ని విడుదల అలాగే వివిధ కంపెనీలకు చెందిన వారితో మెమోరండం ఆఫ్ అండర్స్టాండింగ్ చేసుకోవటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి నల్గొండ మేయర్ బుర్రి చైతన్య రెడ్డి మాట్లాడుతూ, ఈ విద్యా వారోత్సవాలు కేవలం ప్రసంగాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల ఉపాధి (ఎంప్లాయబిలిటీ ) మరియు వ్యక్తిత్వ వికాసం (ఓవరాల్ డెవలప్మెంట్ ) ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చదివే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇది ఒక గొప్ప ప్రోత్సాహకం అని తెలిపారు. విశిష్ట అతిథి అప్పగోని కవిత మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, జిల్లాలోని మహిళల విద్య కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి ఈ కళాశాలలోనే విద్యను అభ్యసించాలని, అన్ని సౌకర్యాలు ఉన్నటువంటి ఈ కళాశాలలో ఎంచుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థినులను కోరారు. ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ టి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ విద్యా వారోత్సవాలను తేదీల వారిగా ఘనంగా జరుపుకోవాలని కళాశాల అధ్యాపకులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మంజుల, అధ్యాపకులు డాక్టర్ పుష్పలత, డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ వసంత, డాక్టర్ ఎస్ రాజారామ్, రామ్ రెడ్డి, డాక్టర్ వెంకటకృష్ణ, డాక్టర్ నరేష్, మల్లికార్జున్, రాజు, శైలజ, సమత, మిస్కిన్, సరిత, మరియు కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## తెలంగాణలో విద్యాసంస్కరణ ఉత్తిమాటేనా?



నూతన విద్యా సంవత్స రం మొదలు కాబోతోంది, రాష్ట్రంలో అందుకు తగిన ప్రణాళికలు లేవు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ పదిహేనుకల్లా పాఠశాలలకు అందిం చాల్సిన సామాగ్రి అందజేస్తామని ప్రకటించారు. ఆయన పేర్కొన్న ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో మార్పులు చేర్పులు ఉండబోవు. పాఠశాల సంస్కరణ ఉత్తిమాట? ఇక ఇంటర్‌ను పాఠశాల విద్యలో విలీనం చేస్తామని పెద్ద పెద్ద ప్రకటనలైతే ఇచ్చారు.మళ్లీ ఏమైందో? ఈ ఏడాది ఇంటర్ విలీనం జోలికి వెళ్లడం లేదని ముఖ్యమంత్రినే స్వయంగా ప్రకటించారు. అంటే కళాశాల, పాఠశాల విద్యలో మార్పులేదు.యదాతథమన్నట్లే? వాస్తవంగా విద్యా శాఖ నూతన విద్యా సంవత్సరానికి ప్రణాళిక రూపొందించాలి. ఇంటర్ విలీనం ఆర్డినెన్సు తేవాలి. కానీ తెలంగాణా పాఠశాల వ్యవస్థ గమనం అగమ్య గోచరంగా మందకొడిగా ఉంది. ఇప్పటికే సేకరించిన యుడైస్ గణాంకాల ప్రకారం గతేడాది నాలుగు వేల ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయి. మిగిలిన 26వేల ప్రభుత్వ బడుల్లో మూడింట రెండొంతుల పాఠశాలలు అతితక్కువ నమోదుతో మూత దశకు చేరుకుంటున్నాయి. సాక్షాత్తు భారత పార్లమెంటులో ప్రకటించిన గణాంకాలు ననుసరించి గతేడాది తెలంగాణాలో1920 ప్రభుత్వ పాఠశాలలు జీరో నమోదుతో మూతపడి, మూతపడిన పాఠశాల జాబితాలో దేశంలోనే రెండో స్థానంలో నిలిచాము. నాణ్యమైన పాఠశాల విద్యలో మనం 26వ స్థానంలో ఉన్నాం. ఇలా చెప్పుకుంటూ పోతే మన విద్యావ్యవస్థ అభివృద్ధి సూచిక అంత ఆశాజనకంగా లేదు? తిరోగమన దశలోనే ఉంది. ఈ స్థితిలో ప్రభుత్వ బడిని సంస్కరించాలి, ప్రయివేటు బడిని నియంత్రించాలి. ఈ రెండూ చేయడంలో తెలంగాణా ప్రభుత్వం "నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుంది"తప్ప ముందుకు పోవడంలేదు. మళ్లీ పాఠశాలలు తెరిచేలోగా ఓ ప్రణాళికాబద్ధ కృషి చేస్తే తప్ప పాఠశాల వ్యవస్థ సంస్కరణ సాధ్యం కాదు. ఈలోగా ఎప్పటి మాదిరిగా 'బడిబాట' లాంటి ఫలితం ఇవ్వని ఆర్భాటాలు మొదలౌతాయి. పాఠశాలలో తమ పిల్లలకు పూర్తి భద్రత, నాణ్యమైన విద్యా గ్యారెంటీ లభిస్తే తప్ప తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించడానికి ముందుకొచ్చే అవకాశం లేదు. ఆవాస ప్రాంత నియంత్రణ, నియమబద్ధత మాత్రమే పాఠశాల నమోదు పెరుగుదలకు ఏకైక మార్గం.

ఇక ప్రయివేటు పాఠశాలల్లోవిద్యాహక్కుచట్టం నిబంధన 12(1)సి ప్రకారం బడుగు బలహీన వర్గాల పిల్లలకు 25 శాతం సీట్ల కేటాయింపునకు ముందుకు రావడంలేదు. హైకోర్టు తీర్పులు యాజమాన్యాలు బేఖాతరు చేస్తున్నారు. ఇక ప్రయివేటు విద్యావ్యవస్థలో నియంత్రణ లేని ఫీజుల మోత మోగిపోతోంది. ఈ ఏడాది ఇప్పటికే ఏజెంట్లను నియమించు కొని ఇంటింటా ప్రయత్నాలు మొదలయ్యాయి. ప్రయివేటు విద్యావ్యవస్థ ఐఐటీ,జీ, టోఫెల్ లాంటి కోర్సులు నడపాలని తెలంగాణా విద్యా ప్రణాళికలో స్పష్టంగా ప్రకటించినా ప్రయివేటు వ్యవస్థ ఖాతరు చేయడం లేదు? ఎప్పటిలాగే తమ ప్రచారం నడిపిస్తున్నది. నేరుగా ప్రకటనలే గుప్పిస్తున్నది. కార్పోరేట్ కళాశాలలో ఫీజులు దండుకోవడం ఆగడం లేదు. వాటి పరిస్థితి తెలంగాణాలో మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లుతోంది. నియంత్రణ అనే మాటకు ఇక్కడ అర్థమే మారిపోయింది. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో 26వేల కోట్లు కేటాయించింది. గతేడాది కంటే కేవలం మూడు వేలకోట్లు మాత్రమే ఎక్కువగానే పెంచింది. నిధులు పెంపుదల పెద్దగా లేకపోయినా తెలంగాణా విద్యా కమిషన్ రూపొందించిన "తెలంగాణా విద్యా ప్రణాళిక"ను మాత్రం ప్రకటించి కొత్త ఆశలు రేకెత్తించడం, ప్రభుత్వ బడులు సంస్కరణ చేస్తున్నట్లు ఊరించడం తప్ప ఆచరణ రూపంలో ఒక్క అడుగు ముందుకు వేసింది లేదు? బడ్జెట్‌లో అందుకు తగ్గ కేటాయింపులు కూడా లేవు. తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ ఒక్కో పాఠశాలకు15కోట్ల ఖర్చుతో మండలానికి రెండు పాఠశాలలు నర్సరీ నుండి ఇంటర్ వరకు పూర్తి ఆంగ్ల మాధ్యమంలో అందుబాటులోకి తెస్తామని అంటున్నారు. తొలుత విద్యా ప్రణాళికలో ఉన్నది ఒక్కో నియోజకవర్గంలో రెండు మండలాలు, మండలానికి రెండు పబ్లిక్ స్కూల్స్ చొప్పున 200 మండలాల్లో ఈ ఏడాది 400 పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. తీరా బడ్జెట్ సమయానికి వంద పాఠశాలలే ఈ ఏడాది ఏర్పాటు లక్ష్యమన్నారు. అందుకు తగ్గ బడ్జెట్ తెలంగాణా బడ్జెట్‌లో కనిపించలేదు. చివరకు ఈ ఏడాది ఎన్ని అందుబాటులోకి తెస్తారో స్పష్టత లేదు. ఎందుకంటే నిజంగా ప్రారంభం ఉద్దేశ్యం ఉంటే ఇప్పటికే అందుకు సంబంధించిన నోటిఫి కేషన్లు రావాలి. కానీ ఇంతవరకు రాలేదు. ఈ పబ్లిక్ స్కూల్స్ ప్రభుత్వ బడిలో అంతర్భాగంగా కొన్ని స్కూల్స్ ఇప్పటికే ఎంపిక చేశారు. అంటే ఇక మిగతా ఇప్పుడు ఉన్న ప్రభుత్వ బడులు యధాతథంగా కొనసాగుతాయన్న మాట. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానసపుత్రికగా చెప్పబడుతున్న 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు 'ప్రణాళిక పెద్దదే.ఆచరణే చాలా చిన్నది. ఒక్కో పాఠశాల25ఎకరాల సువిశాల ప్రాంగణం, 26వందల పిల్లలు, 125మంది ఉపాధ్యాయులు,200కోట్ల రూపాయల అంచనా వ్యయం. ఇదో రంగుల కళ! 2024 ఏప్రిల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 58పాఠశాలలకు శంకుస్థాపన చేశారు. భూసేకరణ, భవన నిర్మాణం టెండర్లు పిలిచారు. గతేడాది ఈ పాఠశాలల కోసం15,500కోట్లు ఖర్చు చేసినట్లు స్వయంగా ముఖ్యమంత్రినే ప్రకటించారు. మూడవ విద్యాసంవత్సరం ప్రారంభం అవుతున్నా పాఠశాల ప్రారంభం,ఎడ్మీషన్ల ఊసులేదు. అవి ఎప్పుడు ఉనికిలోకి వస్తాయో! ఎవరూ నిర్దిష్టంగా నిర్ధారించలేని పరిస్థితి. ఈ ఐదేళ్ల కాలపరిమితి లోనైనా అందు బాటులోకి వస్తాయా? అనుమా నమే. ఒకవైపు కేసీఆర్ అద్దె భవనాల్లో పెట్టిన రెసిడెన్షియల్ స్కూల్స్ లో ఫుడ్ పాయిజనింగ్, భద్రతా లోపం తరచుగా బహిర్గతం అవుతుంది.వాటికి భవనాలు నిర్మిస్తూ మరోవైపు యంగ్ ఇండియా స్కూల్స్ ఆలోచన మరింత ఇరుకైనదిగా కనిపిస్తుంది. ప్రచారానికి,ఆర్భాటానికే సరికొత్త పాఠశాల రూపుదిద్దినా అది ప్రభుత్వ పాఠశాల నమోదునే అంతిమంగా దెబ్బతీస్తుంది.

ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలకు ఉన్న 30వేల ఎకరాల ప్రభుత్వ భూమి, గత రెండున్నర దశాబ్దాలుగా సర్వశిక్షా అభియాన్ కేంద్రం నిధులు, రాష్ట్ర వాటా తో నిర్మించిన రెండు లక్షల కోట్ల విలువైన తరగతి గదులు నిరుపయోగంగా మారతాయి.అంతిమంగా చారిత్రాత్మకమైన ప్రభుత్వ బడి అనాథ శరణాలయాలు, ధాన్యం నిల్వా చేసే గోడౌన్లులేక శిథిల స్వప్నాలుగా మారిపోయో ప్రమాదం కనిపిస్తోంది. కనుక తెలంగాణా ప్రభుత్వం ఇప్పటికైనా స్పష్టమైన ప్రణాళికతో విద్యా వృధాను అరికట్టి నాణ్యమైన, సౌకర్య వంతమైన విద్యా ప్రణాళికతో ముందుకు రావాలి.ఈ ఏడాది నర్సరీ నుండి ఇంటర్ వరకు ఆంగ్ల, తెలుగు మాధ్యమంలో పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫాం సకాలంలో పాఠశాలలకు చేర్చాలి. ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన పాలు, రాగి జావ లాంటి అల్పాహారం రాష్ట్రంలోని అరవై లక్షల మంది విద్యార్థులకు అందుబాటు లక్ష్యంగా, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సౌకర్యంతో పాటు, మారిన విద్యా సామర్థ్యాల కనుగుణంగా పాఠశాల సౌకర్యాలు, బోధనా సిబ్బంది, వనరులు అందుబాటులోకి తేవాలి.ఇవన్నీ మాటలు చెప్పినంత సులువుకాదు. ఎంతో దూర దృష్టి గలిగిన ముందస్తు ప్రణాళిక, నిధులు అందుబాటుతో మాత్రమే సాధ్యం అవుతుంది.

## జులై 1 నుండి అమల్లోకి
# విబి-గ్రామ్ జి చట్టం : కేంద్రం

**న్యూఢిల్లీ మే11 (నేటి దర్శిని)**
విబి-గ్రామ్ జి చట్టాన్ని బలవంతంగా గ్రామీణ ప్రజల నెత్తిన రుద్దేందుకు మోడీ ప్రభుత్వం సిద్ధమైంది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి .. ఆ చట్టం స్థానంలో విబి-గ్రామ్ జి చట్టాన్ని దేశవ్యాప్తంగా అమల్లోకి తీసుకురానున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ చట్టం జులై 1 నుండి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అమల్లోకి రానుందని సోమవారం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ లో పేర్కొంది. ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ ఇజిఎ)ను రద్దుచేసి, దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువస్తామని మరో నోటిఫికేషన్ లో తెలిపింది. ఉపాధి హామీ చట్టం నుండి కొత్త విధానానికి మారే ప్రక్రియ సజావుగా, కార్మికులకు ఎటువంటి అంతరాయం లేకుండా



జరుగుతుందని పేర్కొంది. జూన్ 30 నాటికి ఎంజిఎన్ఆర్ఇజిఎ కింద కొనసాగుతున్న పనులను పరిరక్షించి, కొత్త విధానానికి బదిలీ చేస్తామని నోటిఫికేషన్ వెల్లడించింది. కొత్త విబి గ్రామ్ జి కార్డులు జారీ అయ్యే వరకు, ప్రస్తుతం ఉన్న ఇ- కెవైసి ధృవీకరించిన ఉపాధి హామీ జాబ్ కార్డులు చెల్లుబాటులో ఉంటాయని తెలిపింది. ఇ-కెవైసి పెండింగ్ లో ఉన్నందున కార్మికులకు ఉపాధి నిరాకరించబోమని, కార్డులు లేవని వారు గ్రామపంచాయితీ స్థాయిలో నమోదు చేసుకోవాలని సూచించింది. వేతన చెల్లింపులు, ఫిర్యాదుల పరిష్కారం, కేటాయింపు నిబంధనలు, నిబంధనల మార్పుకు సంబంధించిన ముసాయిదాను రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో సంప్రదించి సిద్ధం చేస్తున్నామని, త్వరలో వాటిని ప్రజాభిప్రాయ సేకరణ కోసం అందుబాటులో ఉంచుతామన నోటిఫికేషన్ లో పేర్కొంది. గ్రామీణ వ్యవస్థాగత మార్పుకు గ్రామ పంచాయితీలు మూలస్థంబాలని అభివర్ణిస్తూ.. కొత్త చట్టం గ్రామాల్లో ఉపాధి కల్పన, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, స్వావలంబనను పెంపొందిస్తుందని భావిస్తున్నామని నోటిఫికేషన్ తెలిపింది.

---

## మత బోధన చేసే విద్యాసంస్థల
# అంశంపై జోక్యం చేసుకోలేం

**న్యూఢిల్లీ మే11 (నేటి దర్శిని)**
మతబోధన చేసే విద్యాసంస్థల అంశంపై ప్రస్తుతం తాము జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు సోమవారం స్పష్టం చేసింది. మత బోధన చేసే పాఠశాలలను రాజ్యాంగ నిబంధనలను అనుసరించి మతసంస్థలు లేదా స్వచ్ఛంద సంస్థలుగా పరిగణించాలా లేకుంటే -లౌకిక లేదా వృత్తి విద్యా సంస్థలు'గా పరిగణించాలా అన్న అంశాన్ని ప్రభుత్వమే నిర్ణయించాలని జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. ఈ అంశం విద్యాశాఖ పరిధిలోకి వస్తుందని, కోర్టు ప్రస్తుతం జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొంది. ?ఏదైనా మతాన్ని ప్రోత్సహించడానికి మతపరమైన బోధనలు చేసే ఏ సంస్థ అయినా రాజ్యాంగంలోని ఆర్టికల్ 26(ఎ) పరిధిలోకి వస్తుందని, ఆర్టికల్ 19(1)(జి) లేదా ఆర్టికల్ 30(1)పరిధిలోకి రాదని ప్రకటించాలని కోరుతూ పిటిషనర్ , న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఆర్టికల్ 26(ఎ) మతస్వేచ్ఛ హక్కులలో ఒకటి. ఈ సెక్షన్ ప్రకారం.. ఒక మత సంస్థలేదా దానిలో ఏదైనా విభాగం



మతపరమైన, ధార్మిక ప్రయోజనాల కోసం సంస్థలను స్థాపించడానికి, నిర్వహించడానికి హక్కును కలిగి ఉంటుంది. ఈవిధంగా ప్రకటిస్తే.. మత బోధన చేసే పాఠశాలలు ప్రజా భద్రత, ఆరోగ్యం, నైతికతకు సంబంధించిన పరిమితులకు లోబడి ఉంటాయని పేర్కొన్నారు. 14 ఏళ్లలోపు చిన్నారులకు విద్యను అందించే సంస్థలను నమోదు చేయడానికి, గుర్తించడానికి, పరిరక్షించడానికి, పర్యవేక్షించడానికి కేంద్రం ఒక యంత్రాగాన్ని కలిగి ఉండాలని ఉపాధ్యాయ పిటిషన్ లో కోరారు. ఇది జాతీయ భద్రతా సమస్య అని వాదించారు. చిన్నారులు దేశ భవిష్యత్తుకు నిర్మాతలని, నమోదు కాని సంస్థలలో వారి మేధస్సును కలుషితం చేయవచ్చు లేదా తప్పుదారి పట్టించవచ్చని పిటిషన్ లో పేర్కొన్నారు.

**ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వివాదం పరిష్కారం**
ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తికి, యువ న్యాయవాదికి మధ్య చెలరేగిన వివాదం సామరస్యంగా పరిష్కారమైందని సుప్రీంకోర్టు సోమవారం తెలిపింది. గత వారం ఆంధ్రా హైకోర్టు గదిలో జరిగిన ఒక వాగ్వివాదం దృశ్యాలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయ్యాయి. న్యాయమూర్తి ఆదేశాల మేరకు పోలీసులు న్యాయవాదిని ఒక రోజు జ్యుడీషియల్ కస్టడీకి పంపేందుకు సిద్ధమయ్యారు. ఈ సంఘటన సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ( ఎస్ బిఎ), బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రెండింటినీ కదిలించింది. దీనిపై భారత ప్రధాన న్యాయమూర్తికి నివేదికలు పంపించగా, ఆయన స్వయంగా సూమోటో స్వీకరించారు. అనంతరం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సోమవారం కేసును విచారించి వివరాలు వెల్లడించారు. జస్టిస్ సూర్యకాంత్ స్వయంగా హైకోర్టు న్యాయమూర్తితోనూ, న్యాయవాదితోనూ విడివిడిగా మాట్లాడారు.

## బెంగాల్ సీఎస్‌గా ఎన్నికల ప్రధానాధికారి నియమించిన బీజేపీ సర్కార్



**న్యూఢిల్లీ మే11 (నేటి దర్శిని)**
పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా ఏర్పడిన సువేందు అధికారి నేతృత్వంలోని బీజేపీ సర్కార్.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో) మనోజ్ అగర్వాల్‌ను సోమవారం నియమించింది. పశ్చిమ బెంగాల్ క్యాడర్‌కు చెందిన 1990 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన అగర్వాల్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ముందు కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సమీక్ష(సర్)కు సారథ్యం వహించారు.ఓటరు జాబితా నుంచి దాదాపు 91 లక్షల ఓటర్ల పేర్లు 'సర్' ద్వారా తొలగించారు. కాగా, ఇప్పటివరకు ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించిన దుష్యంత నరియల న్యూఢిల్లీలో ప్రిన్సిపల్ రెసిడెంట్ కమిషనర్‌గా నియమితులైనట్లు ప్రభుత్వ ఉత్తర్వు పేర్కొన్నది.

## హిమాచల్ ప్రదేశ్‌లో
# ఘోర రోడ్డు ప్రమాదం..


**న్యూఢిల్లీ మే11 (నేటి దర్శిని)**
హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి లోయలోకి పడిపోవడంతో ఆరుగురు మృతి చెందారు. ఈ ఘటన సోమవారం తెల్లవారుజామన జరిగింది.




పర్యాటకులతో వెళుతున్న కారు (ఎస్‌యువి) రోడ్డుపై అదుపుతప్పి చంబా జిల్లా చౌవారి సబ్‌డివిజన్ కకిరా సమీపంలో లోయలో పడిపోయింది. దీంతో ఈ కారులో ఉన్న గుజరాత్‌కు చెందిన ఐదుగురు పర్యాటకులు, డ్రైవర్ మృతి చెందారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఘోర రోడ్డు ప్రమాదం సోమవారం తెల్లవారుజామున 3 నుండి 4 గంటల సమయంలో జరిగింది. ఆ సమయంలో భారీ వర్షం, బలమైన గాలులు వీయడంతో లహ్రూ-డల్హౌసీ రోడ్డుపై ఈ ప్రమాదం జరిగింది. మృతులను లలిత్ భాయ్ ఫట్నానీ, ఆయన భార్య మమత, ప్రియాంక్ కన్హయ లాల్ ఆయన భార్య కాజల్, కుమారుడు దియాన్ష్, మండిలోని జోగిందర్‌నగర్ సబ్‌డివిజన్‌కు చెందిన డ్రైవర్ జశ్వంత్‌లుగా గుర్తించారు. కాగా, ఈ ఘటనపై చంబా సూపరిండిండెంట్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ సక్లానీ మాట్లాడుతూ.. బాధితులు డల్హౌసీ నుండి మనాలి వైపు ప్రయాణిస్తుండగా, కకిరా సమీపంలోని ఒక ఇరుకైన రహదారిపై వెళుతున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కకు వెళ్లి లోయలోకి దొర్లిపడింది అని అన్నారు.

## ఇల్తిజా ముఫ్తీ -ఎక్స్'
# ఖాతా నిలిపివేత

**న్యూఢిల్లీ మే11 (నేటి దర్శిని)**



పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పిడిపి)నేత, మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ సోషల్ మీడియా ఖాతా -ఎక్స్'ను సోమవారం నిలిపివేశారు. దేశ శాంతి, సార్వభౌమత్వం, సమగ్రతకు హాని కలిగించే, చట్టవిరుద్ధ కార్యకలాపాలను రెచ్చగొట్టే ఉద్దేశంతో వేర్పాటు వాద భావజాలాన్ని ప్రోత్సహిస్తూ, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారంటూ కొందరు గుర్తు తెలియని వ్యక్తులపై జమ్ముకాశ్మీర్ ప్రభుత్వం ఎఫ్ఐఆర్ లు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఎఫ్ఐఆర్ లు నమోదైన కొద్ది రోజులకే ఇల్తిజా ముఫ్తీ ఖాతాను నిలిపివేయడం గమనార్హం. ఏప్రిల్ 29న హురియత్ నేత సయ్యద్ అలీ షా గిలానీకి సంబంధించిన ఒక వీడియోను ఇల్తిజా ఎక్స్ లో పోస్ట్ చేశారు."గిలానీ షా సిద్ధాంతంతో నేను ఏకీభవించకపోవచ్చు. కానీ ఉర్దూ ప్రాముఖ్యతను ఆయన ఉద్ఘాటిస్తున్న ఈ పాత వీడియో చాలా అర్థవంతంగా ఉంది.. తప్పక చూడదగిన వీడియో" అని క్యాప్షన్ జోడించారు. కేంద్రపాలిత ప్రాంతంలో రెవెన్యూ సేవల నుండి జమ్ముకాశ్మీర్ ప్రభుత్వం ఉర్దూను తొలగిస్తున్న నేపథ్యంలో ఆమె ఈ వీడియోను పోస్ట్ చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## దుస్తులు చింపి.. జాత్యహంకార దూషణలు
### ఢిల్లీలో ఇద్దరు ఈశాన్య రాష్ట్ర మహిళలపై దాడి

**న్యూఢిల్లీ మే11 (నేటి దర్శిని)**
న్యూఢిల్లీలో శనివారం నలుగురు వ్యక్తులు ఇద్దరు ఈశాన్య రాష్ట్ర మహిళలను వేధించారు. వారి దుస్తులను చించి, జాత్యహంకార దూషణలు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఇద్దరు వ్యక్తులు



మహిళలను వేధించారు. ఆ తర్వాత మరికొందరు జతచేరి జాత్యహంకార వ్యాఖ్యలు చేశారు. బాధితులు వారి తో ఘర్షణకు దిగగా, అడ్డుకొని.. ఎవరికైనా ఫిర్యా దు చేస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించారు.నిందితులు లైంగిక దాడి కూడా చేశారని ఒక బాధితురాలు ఆరోపించగా.. తాము వెళ్లిపోవడానికి ప్రయత్నించినప్పుడు కర్రతో నిందితులు దాడి చేశారని మరొకరు పేర్కొన్నారు. బాధితులను పోలీసులు వైద్య పరీక్షల కోసం ఎయిమ్స్‌కు పంపారు. నిందితులను సీసీటీవీ ఫుటేజీ ద్వారా గుర్తించారు. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదైంది.

# యువత క్రీడల్లో రాణించాలి...

- ఆమనగల్లు సీఐ వెంకటేశ్వర్లు..



**ఆమనగల్లు,మే11(నేటి దర్శిని);**
యువత క్రీడల్లో రాణించాలని, క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని ఆమనగల సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీలోని 10 వ వార్డు విటాయిపల్లి గ్రామంలోని ప్రీమియర్ లీగ్ ను కౌన్సిలర్ కోగురి అనిత శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్న మున్సిపాలిటీ స్థాయి టోర్నమెంట్ కు సిఐ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై ఆడే టీములను పరిచయం చేసుకున్నారు. అనంతరం టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. యువత క్రీడల్లో పాల్గొని ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. ఓటమిని తొలిమెట్టుగా తీసుకొని ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ధోని,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోగూరి శ్రీనివాస్ రెడ్డి,నితిన్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మధుసూదన్ రెడ్డి,శ్రీధర్, పర్వతాలు,రవి, నరసింహ,శేఖర్, జంగయ్య,జగదీష్, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి: కలెక్టరేట్ ఎదుట చిరుమర్తి లింగయ్య ధర్నా

- ఐకేపీ కేంద్రాల్లో రైతుల దోపిడీ జరుగుతోంది
- రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం: బీఆర్ఎస్ నేతల ఆగ్రహం
- ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై బీఆర్ఎస్ ఆందోళన
- "రైతుల ఆదుకునే ప్రభుత్వం కాదు.. పిండుకునే ప్రభుత్వం"





**నల్గొండ, మే 11 (నేటి దర్శిని):**
జిల్లాలోని ఐకేపీ కేంద్రాల్లో రైతులు తెచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ర్యాలీ చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులు తీవ్ర కష్టపడి పండించిన ధాన్యాన్ని ఐకేపీ కేంద్రాలకు తీసుకువస్తే కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. తాలు, తవుడు పేర్లతో మిల్లర్లు కోతలు విధిస్తున్నారని, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, యూరియా అందుబాటు వంటి అంశాల్లో ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఐకేపీ కేంద్రాల్లో గన్ని బ్యాగులు, కాంటా ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. కొంతమంది రైతుల నుంచి డబ్బులు తీసుకుని మాత్రమే ధాన్యం కాంటా చేస్తున్నారని, ఇది రైతులపై జరుగుతున్న దోపిడీకి నిదర్శనమని పేర్కొన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు తీవ్ర నష్టపోతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.
బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రైతుల ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసి, రైతుల ఖాతాల్లో త్వరితగతిన డబ్బులు జమ చేసేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారం రోజుల్లో ఐకేపీ కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పాఠశాలల్లో సమ్మర్ క్యాంపుల ప్రారంభం

- విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి : ఎంఈఓ అంజయ్య





**చింతపల్లి, మే 11 (నేటి దర్శిని):**
చింతపల్లి మండలంలోని పీఎం శ్రీ పాఠశాలలైన పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ వీటి నగర్, పీఎం శ్రీ టీజీఎంఎస్ చింతపల్లి పాఠశాలల్లో ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా సమ్మర్ క్యాంపులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) ఎన్. అంజయ్య ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు, కంప్యూటర్ విద్య, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులతో పాటు సమీప ప్రాంతాలకు చెందిన 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు కూడా ఈ సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్యాంపులో పాల్గొనే విద్యార్థులకు ఉదయం అల్పాహారం కూడా అందజేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ వీటి నగర్ ప్రధానోపాధ్యాయురాలు ఎం. కృష్ణవేణి, పీఎం శ్రీ టీజీఎంఎస్ చింతపల్లి ప్రిన్సిపాల్ అమతుల్ జమాల్ ఆశ్రా పాల్గొన్నారు.

# కొండెక్కిన గడ్డి...కొనబోతే బంగారు కడ్డీ

- బగ్గు మంటున్న ఎండు గడ్డి ధర... కట్ట నూరు, నూటయాభై
- జిల్లాలో పశుగ్రాసం సంక్షోభం..

కొందామని పోతే పశుపోషకులకు దుఃఖం..!



**నల్గొండ, మే11(నేటి దర్శిని):**
వానకాలం వచ్చేంతవరకు పశువు గ్రాసం పశువుల మందకు దొరకడం కష్టమే. నవంబర్ మాసంలో పోయిన వానలు మే మాసం వరకు భూమి మీద పచ్చ గడ్డి మొలకెత్తలేదు. పశువుల మందలు మందలు మందలుగా మేత కోసం అన్వేషిస్తున్నాయి. పశువు పోషణ రైతులకు కత్తి మీద సాములా మారింది. ఒకప్పుడు కొడవళ్లతో పొలాలను నూర్పిడి చేసేవాళ్లు పెద్ద పెద్ద గడ్డివాములు ఉండేవి, ఆధునిక యంత్రాలతో నూర్పిడి చేసిన పంట పొలాలలో గడ్డి శాతం తగ్గిపోయింది. పశుగ్రాసానికి కొరత ఏర్పడింది. ఈ సంవత్సరము పంట పొలాలు రోగాల బారిన పడ్డాయి. ఎదుగుదల శాతం తగ్గింది. ఒక ఎకరం సేను హార్వెస్టింగ్ మిషన్లతో కోస్తే 30 నుండి 40 వరిగడ్డి కట్టలు, ఒక ట్రాక్టర్ గడ్డి కట్టలకు రూ.10 నుండి 12 వేల రూపాయల ధర పలుకుతుంది పశువు సమర్థ పోషకులకు పశువుల మేత భారంగా మారింది. మరి ప్రత్యేకంగా చెప్పాలంటే డైరీ ఫార్మ్ ఉత్పత్తిదారులకు తీరని నష్టం నెలకొంది. మరికొందరు కసాయి వాళ్లకు అమ్మే అవకాశం ఉంది. ఇలాగనే కొనసాగితే పాడి పరిశ్రమ కాడి మేడి కొనసాగదు. ఆధునిక యంత్రాల వ్యవసాయం ఆగమ్యగోచరం. సహజ సిద్ధమైన బయో ఎరువులు తగ్గడం వల్ల భూసారం తగ్గిపోయింది. రసాయన ఎరువులు వాడకం వల్ల భూమిలో భూసారం తగ్గిపోవడం వల్ల పంట పొలాలు రోగాల బారిన పడి పశువుల గ్రాసం కొరత తీవ్రంగా ఏర్పడింది.

# తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టియుసి ఫెడరేషన్ నూతన కార్యవర్గ నియామకం

**ఘనంగా జరిగిన ప్రమాణ స్వీకారోత్సవం**



**సరూర్ నగర్,మే11 (నేటి దర్శిని):**
ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఫెడరేషన్(ఐ.ఎన్.టి.యు.సి) తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సరూర్ నగర్ లోని ఎస్ఆర్ఎం కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఐఎన్‌టియుసి ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ విశాలి ప్రసాద్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన కమిటీని ఉద్దేశించి ప్రసంగించారు. ఆయనతో పాటు గౌరవ అతిథులుగా టి.ఎఫ్.టి.యు అధ్యక్షులు కాచం సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ ఐఎన్‌టియుసి ఫెడరేషన్ అధ్యక్షులు సయ్యద్ ముర్షిద్, ఆర్టీసీ యూనియన్ లీడర్ రాజిరెడ్డి పాల్గొని, కార్మిక సంఘాల బలోపేతం మరియు కార్మికుల హక్కుల రక్షణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టియుసి ఫెడరేషన్ నూతన అధ్యక్షులుగా బిజ్జల రామకృష్ణారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. సీనియర్ జనరల్ సెక్రెటరీగా ఉప్పల శ్రవణ్ కుమార్ గుప్తా, జాతీయ మహిళా చైర్మన్‌గా భవాని త్రివేది నియామకమయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా కృష్ణారెడ్డి, కోడుమూరు దయాకర్, అశోక్ కుమార్ మరియు మణికంఠ బాధ్యతలు చేపట్టగా, ప్రసన్న జనరల్ సెక్రెటరీగా, గడ్డం శ్రీనివాస్ మరియు జిల్లా శ్రీనివాస్ సెక్రెటరీలుగా నియమితులయ్యారు. అలాగే జాయింట్ సెక్రెటరీలుగా అశోక్ చారి, శివరాజ్ మరియు కమిటీలో కీలక సభ్యునిగా బిజ్జల దీక్షిత్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి సంక్షేమం కోసం ఈ నూతన కార్యవర్గం నిరంతరం కృషి చేస్తుందని, కార్మిక విభాగంలో కాంగ్రెస్ జెండాను మరింత ఎత్తుకు తీసుకెళ్తామని నాయకులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సందీప్, బాల్రాజు, కొండల్, వడ్డే రాజు, వెంకటేష్, శ్రీకాంత్ రెడ్డి, రాజు, అనురాధ, రమేష్‌తో పాటు వందలాది మంది ఐఎన్‌టియుసి ఫెడరేషన్ సభ్యులు మరియు కార్మిక నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

# జనగణన సిబ్బందికి సహకరించాలి

- తహశీల్దార్ విజయలక్ష్మి విజ్ఞప్తి




**చింతపల్లి, మే 11 (నేటి దర్శిని):**
రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడత జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమైనట్లు చింతపల్లి తహశీల్దార్ విజయలక్ష్మి తెలిపారు. ఈ ప్రక్రియ జూన్ 9 వరకు కొనసాగనుందని పేర్కొన్నారు. గృహాల జాబితా తయారీ, గృహ గణన కార్యక్రమాల కోసం గ్రామాలు, అవాస ప్రాంతాల్లో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లుగా నియమితులైన ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ప్రజలు వారికి పూర్తి సహకారం అందించి అవసరమైన సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. ప్రజలు అందించే సమాచారంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ఏ ఒక్క పథకాన్ని తొలగించడం జరగదని స్పష్టం చేశారు. జనగణన సిబ్బందికి సహకరించి ఖచ్చితమైన సమాచారాన్ని నిస్సంకోచంగా అందించాలని తహశీల్దార్ విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు.

# జాతి కోసం పోరాడిన వారికే చైర్మన్ పదవి ఇవ్వాలి: రూపని రాములు



**నిడమనూరు, మే 11(నేటి దర్శిని):**
రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ పదవిని గుంజ రేణుకకు ఇవ్వొద్దని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘ నాయకులు డిమాండ్ చేశారు. నిడమనూరు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వడ్డెర సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రూపని రాములు మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో వడ్డెర కార్పొరేషన్ సాధన కోసం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి ఆయిల్ మల్లు ఆధ్వర్యంలో తీవ్రంగా పోరాటాలు నిర్వహించామని తెలిపారు. ఎన్నో కష్టాల తర్వాత సాధించిన వడ్డెర కార్పొరేషన్‌కు జాతి పరిస్థితులపై పూర్తి అవగాహన లేని వ్యక్తిని చైర్మన్‌గా నియమించడం సరైన నిర్ణయం కాదన్నారు. గుంజ రేణుక గతంలో జెడ్పీటీసీగా పనిచేసినా, ఒక మండలంలోని వడ్డెరల సమస్యలనే పరిష్కరించలేదని ఆరోపించారు. అలాంటి పరిస్థితిలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 604 మండలాల వడ్డెరల సమస్యలను ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర పెద్దలు పునరాలోచన చేసి, వడ్డెర జాతి అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడే నాయకులను కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించాలని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘ నాయకులు కోరారు.

# గోషామహల్‌లో జోరుగా అక్రమ నిర్మాణాలు

- టౌన్ ప్లానింగ్ అధికారులపై తీవ్ర అవినీతి ఆరోపణలు
- 200 గజాల్లో 8 అంతస్తుల నిర్మాణం.. అధికారుల మౌనం అనుమానాస్పదం
- ఒక్కో అక్రమ నిర్మాణానికి రూ.10 లక్షల వసూళ్లా..?
- సెల్లార్లలో గోదాములు.. భవిష్యత్తులో భారీ ప్రమాదాల హెచ్చరిక
- ఉన్నతాధికారుల పాత్రపైనా స్థానికుల అనుమానాలు






**హైదరాబాద్, మే11(నేటి దర్శిని):** హైదరాబాద్ నగరంలోని గోషామహల్ సర్కిల్-30 పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు విస్తరిస్తుండటంపై స్థానికుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. మున్సిపల్ నిబంధనలు, భద్రతా ప్రమాణాలను పూర్తిగా విస్మరించి కొందరు బిల్డర్లు భారీ స్థాయిలో నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ, టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా సెక్షన్ ఆఫీసర్ మహేందర్ పేరుతో భారీగా మామూళ్లు వసూలు చేస్తున్నారన్న ప్రచారం గోషామహల్ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది.

**200 గజాల్లో 8 అంతస్తుల నిర్మాణం**

మంగళ్ హాట్‌లోని ప్రకాష్ టాకీస్ ఎదురుగా ఉన్న ఇంటి నెంబర్ 13-1-12/10 వద్ద సుమారు 200 గజాల స్థలంలో ఏకంగా 8 అంతస్తుల భారీ భవనం నిర్మాణం కొనసాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కేవలం సిల్ట్ ప్లస్ టూ అనుమతులు తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా మరిన్ని అంతస్తులు నిర్మిస్తున్నారని వారు చెబుతున్నారు. సుమారు 10 అడుగుల ఇరుకైన గల్లీలో ఇంత భారీ నిర్మాణం ఎలా జరుగుతోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం, డిప్యూటీ కమిషనర్ ఉమా ప్రకాష్, ఏసీపీ బాలస్వామి, సెక్షన్ ఆఫీసర్ మహేందర్‌ల నిర్లక్ష్యం లేదా సహకారంతోనే ఈ నిర్మాణాలు కొనసాగుతున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**రూ.10 లక్షల వసూళ్ల ఆరోపణలు**

గోషామహల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల వెనుక భారీ స్థాయి అవినీతి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒక్కో నిర్మాణం నుంచి రూ.10 లక్షలకు పైగా వసూలు చేస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు వచ్చినప్పటికీ వాటిని పట్టించుకోకుండా ఫైళ్లను మూసివేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సాధారణ ప్రజలు చిన్న ఇల్లు నిర్మించినా వెంటనే చర్యలు తీసుకునే అధికారులు, ఇలాంటి భారీ అక్రమ నిర్మాణాల విషయంలో మౌనం పాటించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**సెల్లార్లు, గోదాములతో భవిష్యత్తులో ప్రమాదం**

నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న సెల్లార్లు భవిష్యత్తులో గోదాములుగా మారే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరుకైన వీధుల్లో పార్కింగ్ సౌకర్యం లేకుండా భారీ భవనాలు నిర్మించడం వల్ల అగ్నిప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు చేపట్టడం కష్టమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రత్యేకంగా ఫైర్ ఇంజన్లు ప్రవేశించలేని ప్రాంతాల్లో ఇలాంటి నిర్మాణాలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారవచ్చని స్థానికులు చెబుతున్నారు.

**ఉన్నతాధికారుల పాత్రపై ప్రశ్నలు**

అక్రమ నిర్మాణాలపై మీడియా కథనాలు వెలువడుతున్నా, స్థానికుల నుంచి ఫిర్యాదులు అందుతున్నా ఉన్నతాధికారులు స్పందించకపోవడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏసీపీ, డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారులకు కూడా ఈ వ్యవహారంలో వాటాలు ఉన్నాయా అనే చర్చ స్థానికుల్లో సాగుతోంది. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ కమిషనర్, గోల్కొండ జోనల్ కమిషనర్ ఉదయ్ కుమార్ స్పందించి గోషామహల్ సర్కిల్-30 పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఐ.యన్.టి.యు.సి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి నియామకం



**నల్గొండ, మే11 (నేటి దర్శిని):** తెలంగాణ రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డికి ఐ.యన్.టి.యు.సి ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు సోలంకి ప్రసాద్ శర్మ నియామక పత్రం అందజేశారు. హైదరాబాద్ లో జరిగిన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కార్మికులకు అండగా నిలబడి, వారికి భరోసా కల్పిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు చెయ్యడం ద్వారానే కార్మికుల హక్కుల సాధన, అమలు సాధ్యమని, రాష్ట్రంలో ఐ.యన్.టి.యు.సి ఫెడరేషన్ ను విస్తరించాలని కోరినారు. జాతీయ అధ్యక్షులు ఆదేశాల ఆదేశాలమేరకు శక్తి వంచన లేకుండా కార్మికుల సంక్షేమం కోసం, హక్కుల రక్షణలో క్రియాశీలకంగా పని చేస్తామని డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి అన్నారు. నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తానని సంఘం విస్తరణకు త్వరలో రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో కమిటీలు వేస్తామని అన్నారు. తన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.


## చలివేంద్రం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి



**హాలియా, మే11(నేటిదర్శిని):** హాలియా మున్సిపాలిటీ స్థానిక కేంద్ర పరిధిలో మే మాసంలో అత్యధిక ఉష్ణోగ్రత ఉండటంతో దారిన వెళ్లే ప్రతి ఒక్కరి దాహం తీర్చాలని స్థానికంలో మూడు చలివేంద్ర కేంద్రాలను తారకరామా కాంప్లెక్స్, సాగర్ రోడ్డు, హాలియా మున్సిపాలిటీ కేంద్ర కార్యాలయంలో హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దారిన వెళ్లే ప్రతి వ్యక్తికి దాహార్తి తీర్చుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ కమిషనర్ కె.రవీందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, 6 వార్డు కౌన్సిలర్ బొంగరాల ఏసు రాజు, 2 వార్డు కౌన్సిలర్ సలహాదారులు నకిరే కంటి సైదులు, 5 వార్డు కౌన్సిలర్ కరుణాసాగర్, 8వ వార్డు కౌన్సిలర్ సలహాదారుడు మజారు మొహిద్దిన్, 12వ వార్డు కౌన్సిలర్ సలహాదారులు ఎడవల్లి రంజిత్, కోఆప్షన్ సభ్యులు ఎండి రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ లో వైభవంగా బీరప్ప స్వామి కళ్యాణమహోత్సవం

- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- ఆలయం వరకు నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే
- తెలంగాణ గ్రామీణ సంస్కృతికి బీరప్ప ఉత్సవాలు ప్రతీకగా పేర్కొన్న మల్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్, మే11 (నేటి దర్శిని):** తెలంగాణ గ్రామీణ సంస్కృతికి బీరప్ప ఉత్సవాలు ప్రతీకలని.... తరతరాల సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం తొర్రూర్ గ్రామంలో జరుగుతున్న బీరప్ప ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా, సోమవారం బీరప్ప-కామరతి కళ్యాణం కనులపండువగా జరిగింది. వివిధ గ్రామాల్లో నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలిరాగా వారితో కలిసి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి కళ్యాణం కనులారా వీక్షించి, స్వామివారి ఆశీస్సులు తీసుకుని , మొక్కులు సమర్పించారు. ఆధునిక కాలంలో జానపద కళలు అంతరించిపోకుండా, తమ వారసత్వాన్ని కొనసాగిస్తున్న ఒగ్గు కళాకారులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. బీరప్ప స్వామి కృపతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధి, కురుమల సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తానని మల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే రంగారెడ్డిని ఘనంగా సన్మానించారు. భక్తుల సౌకర్యార్థం గ్రామం నుంచి ఆలయం వరకు రూ.50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రారంభించారు.వేడుకల వేళ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

## అలుపెరుగని కాంగ్రెస్ యోధుడు.. గుర్రంపోడు 'బలగం' బొమ్ము శ్రీనివాస్

- కార్యకర్తలకు అండగా.. కాంగ్రెస్ బలోపేతానికి కృషి
- పదవుల కోసం కాదు.. పార్టీ కోసం రాజకీయాలు -- బొమ్ము శ్రీనివాస్



**గుర్రంపోడు, మే 11 (నేటి దర్శిని):** నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ బొమ్ము శ్రీనివాస్ తన ప్రత్యేక రాజకీయ శైలితో పార్టీ శ్రేణుల్లో విశేష గుర్తింపు పొందుతున్నారు. ప్రజలతో మమేకమై, కార్యకర్తలకు అండగా నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన పేరు తెచ్చుకున్నారు. సాధారణ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన బొమ్ము శ్రీనివాస్ అంచెలంచెలుగా ఎదిగి, ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్నారు. పదవుల కోసం కాకుండా పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేయడమే తన లక్ష్యమని ఆయన ఆచరణలో చూపిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన కాలంలో గ్రామ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన సేవలను స్థానికులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా కాంగ్రెస్ జెండాను వదలకుండా కష్టకాలంలోనూ పార్టీకి అండగా నిలుస్తున్న నిబద్ధత గల నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉంది. మండలంలోని ప్రతి గ్రామంలో కార్యకర్తలతో, ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ పార్టీ విస్తరణకు కృషి చేస్తున్నారు.సీనియర్ నాయకత్వాన్ని గౌరవిస్తూనే యువతను రాజకీయాల్లో ప్రోత్సహించడంలో బొమ్ము శ్రీనివాస్ ఎప్పుడూ ముందుంటారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, అవసరమైనప్పుడు అధికారులను ప్రశ్నిస్తూ ప్రజల తరఫున పోరాటం చేయడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. "నాయకుడు అంటే కార్యకర్తకు అండగా ఉండాలి" అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్న బొమ్ము శ్రీనివాస్ గుర్రంపోడు మండల కాంగ్రెస్ పార్టీని ఒక కుటుంబంలా భావించి నడిపిస్తున్నారని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. రానున్న రోజుల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## అనధికార వార్తలను పట్టించుకోవద్దు

- శ్రీకోసగుండ్ల ఫణిగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం
- ప్రతిష్టాపకులు, ప్రధాన పూజారి కోమండూరి శేషాచారి విజ్ఞప్తి



**చైతన్యపురి, మే11 (నేటి దర్శిని):** శ్రీ కోసగుండ్ల ఫణిగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌కు సంబంధించిన వార్తలు 11-05-2026 తేదీన కొన్ని దినపత్రికల్లో ప్రచురితమైన నేపథ్యంలో దేవస్థానం ప్రతిష్టాపకులు, ప్రధాన పూజారి కోమండూరి శేషాచారి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ దేవస్థానం యాదాద్రి దేవస్థానం దత్తత ఆలయమని, ఆలయానికి సంబంధించిన ఎలాంటి అధికారిక ప్రకటనలు తాను గానీ, యాదాద్రి దేవస్థానం గానీ, దేవాదాయ శాఖ కమిషనర్ గానీ విడుదల చేయలేదని స్పష్టం చేశారు. ఎవరి అనుమతి లేకుండా వచ్చిన ఈ వార్తలు పూర్తిగా అనధికారికమని తెలిపారు. కాబట్టి భక్తులు, ప్రజలు ఇటువంటి వార్తలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇకముందు దేవస్థానానికి సంబంధించిన వార్తలు ప్రచురించే ముందు తప్పనిసరిగా తనను సంప్రదించాలని పత్రికా సంపాదకులను కోరారు.

# అందరికీ ప్రభుత్వ సంక్షేమం..!

- సర్పంచ్ శారద, ఉప సర్పంచ్ మల్కయ్యగారి గోవర్ధన్ రెడ్డి
- ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం మరియు కళ్యాణ్ లక్ష్మి చెక్కు అందజేత



**రంగారెడ్డి జిల్లా మే 11 (నేటి దర్శిని):** గ్రామంలో అందరికీ ప్రభుత్వ సంక్షేమం వర్తిస్తుందని అర్హులైన లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో ఆదుకుంటామని శేరిగూడ గ్రామ సర్పంచ్ శారద ఉప సర్పంచ్ మల్కయ్యగారి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఉప సర్పంచ్ మల్కయ్య గారి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి చెక్కు మల్కయ్య గారి శారదమ్మకూ అందజేశారు. మరియు సోమవారం శేరిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు (బెల్లి మనీల రామచంద్రయ్య యాదవ్) గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ కొండం శారద శంకరయ్య గౌడ్, ఉప సర్పంచ్ మల్కయ్య గారి గోవర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు సాయి కుమార్, శేఖర్ గౌడ్ ఎం సత్యనారాయణ రెడ్డి, విష్ణు యాదవ్,పూర్ణచందర్ గౌడ్ బెల్లి శేఖర్, రామస్వామి గౌడ్, మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అదేవిధంగా సహకరిస్తున్న గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి అన్ని విధాల చర్యలు తీసుకుంటామని మల్కయ్య గారి గోవర్ధన్ రెడ్డి మీడియాకు తెలిపారు.

# డ్రగ్స్, ర్యాగింగ్‌కు దూరంగా ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**(నేటి దర్శిని): మే 11 కొడంగల్ :-** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం విద్యా వారోత్సవాల బ్రోచర్‌ను కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఎస్సై సత్యనారాయణ కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్సై సత్యనారాయణ విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. నేటి యువత మత్తు పదార్థాలు ర్యాగింగ్ వంటి చెడు అలవాట్లకు లోనై తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు అని మత్తు పదార్థాలను అలవాటు చేసుకోవద్దని ఎస్సై సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగుతూ కేవలం చదువుపైనే దృష్టి సారించాలని అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలరని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎదురయ్యే పరిణామాల గురించి వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో అజ్ఞానం మూఢనమ్మకాలు వంటి సామాజిక రుగ్మతలను తొలగించడానికి విద్య ఒక్కటే సరైన మార్గమని విద్యావంతులుగా ఎదిగి సమసమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం,సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బండి భగీరథపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్వి నిరసన



**ఇబ్రహీంపట్నం (మే11)(నేటి దర్శిని):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమారుడు బండి భగీరథపై నమోదైన పోక్సో కేసులో వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు సోమవారం నాడు నిరసన చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ తీరును నిరసించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు మడుపు శివ సాయి, అధికార ప్రతినిధి అచ్చన శ్రీకాంత్, కమ్మటి అంజిబాబు, అమంచ రంజిత్, రంగోలి అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిట్టు జగదీశ్వర్, మడుపు శివ సాయి మాట్లాడుతూ.. మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబ సభ్యులను వేధించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. బండి సంజయ్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుంచి తక్షణమే బర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బండి భగీరథను అరెస్ట్ చేసి బాధిత మైనర్ బాలికకు న్యాయం చేయకపోతే, పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు.

# శేరిలింగంపల్లి అక్రమ నిర్మాణాలపై సూరీ సమరశంఖం









- అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఫిర్యాదు
- అధికారులపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ

**శేరిలింగంపల్లి,మే11 (నేటి దర్శిని):** అధికారుల అవినీతి అక్రమాలకు హద్దు అదుపు లేకుండా పోయింది. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న మూడు ప్రధాన భవనాలపై ఇప్పటికే 'ప్రజావాణి'లో సూరీ ఫిర్యాదు చేశారు. ఈ అక్రమ కట్టడాల వల్ల ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కడమే కాకుండా స్థానిక ప్రజలకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ మూడు భవనాల వ్యవహారంలో పక్కా ఆధారాలతో టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోకపోవడం వెనుక అధికారుల హస్తం ఉందనే అనుమానాలు బలపడుతున్నాయి.

మున్సిపల్ కమిషనర్ స్పందించి టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి పై వస్తున్న అనేక ఫిర్యాదును ప్రత్యేకంగా పరిశీలించి, సదరు భవనాల నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలకు కొమ్ముకాస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు వల్ల వ్యవస్థ భ్రష్టు పడుతోందని ప్రజావాణిలో అందిన అక్రమ భవనాల ఫిర్యాదులను బుట్టదాఖలు చేసిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాల్సిన సూరీ కమిషనర్ ను కోరారు. ఈ అక్రమాలపై సూరన్న రాజీలేని పోరాటానికి సిద్ధమయ్యారు. ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులపై అధికారులు స్పందించకుంటే, బాధితుల పక్షాన నిలబడి అధికారుల అంతు చూసే వరకు సూరన్నవిశ్రమించిననీ హెచ్చరించారు. ఒక్కొక్క టౌన్ ప్లానింగ్ అధికారి కూడబెట్టిన కోట్లకొద్ది అక్రమ ఆస్తుల చిట్టాను బయటకు తీస్తామని, అక్రమ నిర్మాణాల పునాదులు కదిలిస్తామని హెచ్చరించారు. మున్సిపల్ అధికారుల అవినీతితో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతుంటే చూస్తూ ఊరుకోలేము. ముఖ్యంగా ఈ మూడు భవనాల విషయంలో కమిషనర్ తక్షణమే జోక్యం చేసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలి. అవినీతి అధికారుల అండతో సాగుతున్న ఈ అక్రమ సామ్రాజ్యాన్ని కూల్చివేయాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రభుత్వం అవినీతిపై ఉక్కుపాదం మోపుతుంటే, శేరిలింగంపల్లి అధికారులు మాత్రం పాత పద్ధతుల్లోనే భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారు. సూరన్న నేతృత్వంలో సాగే ఈ పోరాటం ద్వారా, అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్న అధికారుల అసలు స్వరూపాన్ని బయట పెడతామన్నారు. ఇకనైనా అధికారులు తమ తీరు మార్చుకోకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిస్తున్నాము.

# నెర్ధం బాలయ్య, భాగ్యలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్‌లో ఘనంగా మెగా కంటి వైద్య శిబిరం

**ఉప్పల్,మే11 (నేటి దర్శిని):** ఉప్పల్‌లోని కళ్యాణపురి కమ్యూనిటీ హాల్‌లో నెర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ నెర్ధం మనుషా గౌడ్, నెర్ధం బాలకృష్ణ ఈశ్వర్ గౌడ్, నెర్ధం భాస్కర్ గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఓం సాయి ఆప్టికల్స్, ఓం సాయి హోమియోపతి క్లినిక్ స్టోర్ ఆధ్వర్యంలో ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో నిపుణులైన వైద్యుల బృందం ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. అదేవిధంగా హోమియోపతి వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పేద కుటుంబాలకు చెందిన వారు ఈ వైద్య శిబిరాన్ని పెద్ద ఎత్తున వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి నెల ఇలాంటి మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ప్రజలకు ఆరోగ్య సేవలు



అందించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పేద ప్రజలు డబ్బుల లేమితో కంటి చికిత్సలు చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. "మానవ సేవే మాధవ సేవ" అనే భావనతో తమ తండ్రి, చెల్లెలి పేరుతో నెర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. పలు కాలనీల్లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తూ వేలాది మందికి కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటే ఎంతోమంది జీవితాల్లో వెలుగు నింపవచ్చని అన్నారు. ప్రార్థించే పెదవుల కంటే సేవ చేసే చేతులు గొప్పవని, మన జీవితం పదిమందికి ఉపయోగపడినప్పుడే నిజమైన సార్థకత లభిస్తుందని నెర్ధం భాస్కర్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేయడం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, మహిళలు, యువకులు, హైదరాబాద్ యూత్ అసెంబ్లీ సేవా సంస్థ ప్రతినిధులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అన్ని వర్గాల అభివృద్ధి

- గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య
- నాగ్వార్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం

**మే 11 (నేటి దర్శిని):** అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఏనలేని కృషి చేస్తుందని సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య స్పష్టం చేశారు. సోమవారం రాయికోడ్ మండల పరిధిలోని నాగ్వార్ గ్రామంలో సర్పంచ్ స్వామిదాస్, ప్రజా ప్రతినిధులతో కలిసి నాయి బ్రాహ్మణ అనసూయ రాములు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయం, బడుగు బలహీన వర్గాల సంక్షేమ రంగానికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర



వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రైకోడ్ మండల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి అన్ని విధాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు . నాగ్వార్ గ్రామంలో 32 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించగా 10 వరకు పూర్తయ్యాయని మిగతా 22 ఇళ్ల నిర్మాణం నెలలోపు పూర్తి అవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ లక్ష్మణ్, ఎంపీడీవో ఎంఎస్ షరీఫ్, ఏఈ దేవయ్య, ఏపీవో రమేష్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్, సర్పంచ్ లపోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ నాగిశెట్టి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి విట్టల్, ఆర్ కృష్ణ,సర్పంచులు రాజశేఖర్ గౌడ్, నవీన్, చరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్ తో పాటు నాయకులు జ్ఞానేశ్వర్, ఏ నరేష్, వెంకటరెడ్డి, ఉప్పరి పండరి, మహంకాళి, ఎండి మక్సుద్, మారుతి రావు, నాగయ్య, శ్రీనివాస్, పండరి, పలువురు నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



**గ్లామర్ లుక్ లో మీనాక్షి ఫోజులు..**

# వారణాసికి బయలుదేరుదాం

## హీరోయిన్ ప్రియాంక ఆసక్తిక పోస్ట్

ఎస్ఎస్ రాజమౌళి -మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసి. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్విరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి ఏదో ఒక ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన కీ అప్‌డేట్‌ను ప్రియాంకా చోప్రా సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుంది. జర్నీలో ఉన్న ప్రియాంకా చోప్రా 'వారణాసి బయలుదేరుదాం'అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టింది. తాజా పోస్ట్‌తో ప్రియాంకా చోప్రా వారణాసి తాజా షెడ్యూల్‌లో జాయిన్ అయినట్టు అర్థమవుతోంది. షూటింగ్‌కు అవసరమైన నీటి కొరత కారణంగా ఇటీవలే వారణాసి చిత్రీకరణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రియాంకా చోప్రా పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీలో మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీని 2027 లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



# ప్రేమ ఎప్పటికీ శక్తివంతమైనదే

## నటి త్రిష ఆసక్తికర పోస్ట్

ఫిల్మ్ స్టార్ త్రిష తన సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. ప్రేమ ఎప్పటికీ శక్తివంతమైందే అని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. త్రిష తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలు పెట్టారు. నీలిరంగు చీరలో త్రిష ఆకట్టుకున్నది. తమిళనాడు సీఎంగా ఆదివారం విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ ఈవెంట్‌కు ఈసారీలోనే ఆమె హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన త్రిష సోమవారం తన సోషల్ మీడియా పోస్టుతో తన భావోద్వేగాన్ని మరింత స్పష్టంగా వ్యక్తం చేశారు. చెన్నై నెహ్రూ స్టేడియంలో సందడి చేసిన నటి త్రిష.. తన పోస్టులో ప్రేమ గొప్పతనాన్ని వ్యక్తం చేశారు. రకరకాల స్టిల్స్‌తో దిగిన ఫోటోలను పోస్టు చేసిన త్రిష.. ప్రేమ ఎప్పటికీ గట్టిగానే వ్యక్తం అవుతుందన్న అభిప్రాయాన్ని ఆ పోస్టులో రాశారు. ద లవ్ ఈజ్ ఆల్వేస్ లౌడర్ అన్న క్యాషన్ ఇప్పుడు ట్రెండ్ అవుతోంది. ఆ పోస్టులో తన స్టయిలిస్ట్ బృందానికి ఆమె థ్యాంక్స్ కూడా చెప్పింది.





# నా ఫేవరేట్ హీరో ఆయనే..

టాలీవుడ్ సెన్సేషనల్ హిట్ 'బేబి' సినిమాతో రాత్రికి రాత్రే స్టార్ హీరోయిన్‌గా మారిపోయిన వైష్ణవి చైతన్య గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. యూట్యూబ్ స్టార్‌గా కెరీర్ ఆరంభించి, వెండితెరపై తన నటనతో అందరినీ మంత్రముగ్ధులను చేసిన ఈ తెలుగమ్మాయి, తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన మనసులోని మాటను బయటపెట్టింది. టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనిపై తనకున్న క్రష్ గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వైష్ణవి చైతన్య తనకి ఇష్టమైన హీరోల గురించి మాట్లాడుతూ, రామ్ పోతినేని పేరును ప్రస్తావించింది.రామ్ అంటే తనకు చిన్నప్పటి నుంచి చాలా ఇష్టమని, ఆయన ఎనర్జీ, స్క్రీన్ ప్రెజెన్స్ తనకు ఎంతో నచ్చుతాయని తెలిపింది. ఒక రకంగా రామ్ తనకి "క్రష్" అని ఆమె ఓపెన్‌గా ఒప్పేసుకోవడం అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రామ్ సినిమాలన్నీ తాను క్రమం తప్పకుండా చూస్తానని, ఆయనతో కలిసి నటించే అవకాశం వస్తే అస్సలు వదులుకోనని వైష్ణవి పేర్కొంది. సాధారణంగా హీరోయిన్లు తమ క్రష్ గురించి బయటపడటానికి కొంచెం సంకోచిస్తుంటారు, కానీ వైష్ణవి చాలా స్పష్టంగా, నిక్కచ్చిగా తన అభిప్రాయాన్ని చెప్పడం విశేషం.ఈ వార్త తెలిసిన రామ్ అభిమానులు "రామ్ - వైష్ణవి కాంబినేషన్‌లో సినిమా వస్తే బాగుంటుంది" అని సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. వీరిద్దరి మధ్య ఉండే ఎనర్జీ లెవెల్స్ స్క్రీన్ మీద అద్భుతంగా ఉంటాయని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. 'బేబి' సినిమా విజయం తర్వాత వైష్ణవికి వరుస అవకాశాలు తలుపు తడుతున్నాయి. ప్రస్తుతం ఆమె ఆనంద్ దేవరకొండతో మరోసారి నటిస్తున్న సంగతి తెలిసిందే. తన సహజ సిద్ధమైన నటనతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన వైష్ణవి, రాబోయే రోజుల్లో స్టార్ హీరోయిన్‌గా ఎదిగే అవకాశం ఉందని టాక్.మొత్తానికి తన ఫేవరెట్ హీరోపై వైష్ణవి చైతన్య చూపించిన ఈ అభిమానం ఇప్పుడు టాలీవుడ్ సర్కిల్స్‌లో చర్చనీయాంశంగా మారింది. భవిష్యత్తులో ఈ "క్రష్" కాంబినేషన్ వెండితెరపై మెరుస్తుందేమో వేచి చూడాలి. 'బేబి' సినిమాతో ఆమె సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. వైష్ణవి పుట్టి పెరిగింది అంతా హైదరాబాద్‌లోని పాతబస్తీలోనే. ఆమె ఒక మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చింది. సినిమాల్లోకి రాకముందు వైష్ణవి సోషల్ మీడియాలో, ముఖ్యంగా యూట్యూబ్ షార్ట్ ఫిలిమ్స్, వెబ్ సిరీస్‌ల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుంది.

# ఆ తరహా సినిమాలకు ఇక దూరం?



అగ్రనటి సమంత రూత్‌ప్రభు రూట్ మార్చారు. ఇన్నాళ్లూ స్టార్ హీరోల పక్కన ఆడిపాడి, స్టార్ హీరోయిన్ అనిపించుకున్న సామ్.. ఇకనుంచి ఆ తరహా సినిమాలు చేయకూడదని నిశ్చయించారట. కథానాయిక ప్రధానంగా ఆమె నటించిన యూ-టర్న్, ఓ బేబీ సినిమాలు బాగా ఆడాయి. త్వరలో 'మా ఇంటి బంగారం' అంటూ మరో లేడీ ఓరియెంటెడ్ కథతో ఆమె రాబోతున్నది.ఇక నుంచి ఇలాగే కేవలం మహిళా ప్రధాన కథల్లోనే నటించాలని, నటిగా తన ప్రతిభని నిరూపించుకునే అవకాశం ఇలాంటి సినిమాల ద్వారానే ఉంటుందని, స్టార్ హీరోల ప్రాజెక్టుల్లో నటించి, పాటలకే పరిమితం కాలేనని సామ్ భావిస్తున్నారట. సమంత లాంటి స్టార్.. సోలో సినిమాలు చేసి హిట్లు కొడితే, అది తోటి హీరోయిన్లకు స్ఫూర్తి దాయకమే. కమర్షియల్ ఫార్మాట్‌కు భిన్నంగా కొత్తకథలు వచ్చే అవకాశం కూడా ఉంది. త్వరలో రానున్న 'మా ఇంటి బంగారం' సినిమా ఓ సామాన్య మహిళ ఎదుర్కొనే సవాళ్లు, ఆమె సాధించే విజయాల నేపథ్యంలో ఉంటుందట.

# రా ఏజెంట్‌గా వెంకీ?



వెంకటేశ్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రైమ్ కామెడీ ఫ్యామిలీ డ్రామా 'ఆదర్శకుటుంబం -- హౌస్ నెం.47'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ఈ సినిమాలో ఓ క్రేజీ ఫ్యాష్‌బ్యాక్‌ని త్రివిక్రమ్ డిజైన్ చేశారట. ఈ ఘట్టం ఆద్యంతం నవ్వులు పూయిస్తుందని ఇన్‌సైడ్ టాక్ ఈ ఎపిసోడ్‌లో వెంకటేశ్ దృష్టి లోపం ఉన్న 'రా ఏజెంట్'గా కనిపిస్తారట. తన కున్న లోపంతో వెంకీ పాత్ర చేసే ఛేజ్‌లు ఫుల్ ఎంటర్‌టైనింగ్‌గా ఉంటాయని తెలుస్తున్నది. 'మీర్జాపుర్'ఫేం దివ్యేందుశర్మ ఇందులో తీవ్రవాదిగా నటిస్తున్నారు. శ్రీనిధిశెట్టి కథానాయిక. నికితిన్ ధీర్, రావురమేష్ ఇతర పాత్రధారులు. హారిక అండ్ హాసినీ క్రియేషన్స్ పతాకంపై సూర్యదేవర రాధాకృష్ణ(చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దసరా కానుకగా సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, PRGI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365